
ఒక్క క్షణం సహనం కొండంత ప్రమాదాన్ని దూరం చేస్తే..
ఒక్క క్షణం అసహనం మొత్తం జీవితాన్ని నాశనం చేస్తుంది.
- స్వామి వివేకానంద




Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్



IRS PUBLICATIONS
irspublications12@gmail.com



సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 78 | శుక్రవారం 15 ఆగస్టు 2025 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi




## చనిపోయిన ఓటర్లతో టీ తాగే ఛాన్స్ ఇచ్చారు..

### - ఈసీకి థాంక్స్.. -రాహుల్ వ్యంగ్యాస్త్రం

ఢిల్లీ - సూర్య వాస్తవం, ఆగస్టు 14:

బీహార్లో ఓటర్ల జాబితాలో లోపాలపై లోక్సభ ప్రతిపక్షనేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. ' చనిపోయిన' ఓటర్లతో చాయ్ తాగానంటూ తాజాగా 'ఎక్స్' వేదికగా ఓ వీడియో పోస్ట్ చేశారు. ఈ ప్రత్యేకమైన అనుభవాన్ని

- మిగతా 2లో..

## జమ్మూకాశ్మీర్‌లో కుండపోత వర్షం

- 38 మంది మృతి, 125 మందికి పైగా గాయాలు
- రంగంలోకి దిగిన సైన్యం, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు
- పరిస్థితిని సమీక్షిస్తున్న లెఫ్టినెంట్ గవర్నర్, కేంద్ర మంత్రులు
- బాధిత ప్రాంతంలో ముమ్మరంగా సహాయక చర్యలు



జమ్మూకాశ్మీర్- సూర్య వాస్తవం, ఆగస్టు 14:

జమ్మూకాశ్మీర్‌లోని కిష్ట్వార్ జిల్లాలో ఘోర విషాదం చోటు చేసుకుంది. చోసోటి గ్రామంలో క్లౌడ్ బరస్ట్ (కుండపోత వర్షం) కారణంగా సంభవించిన

- మిగతా 2లో..

## జమ్ము కశ్మీర్‌లో క్లౌడ్ బరస్ట్ పై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

న్యూఢిల్లీ- సూర్య వాస్తవం, ఆగస్టు 14:



జమ్మూ కశ్మీర్‌లోని కిష్ట్వార్ జిల్లాలో గురువారం సంభవించిన క్లౌడ్ బరస్ట్ (కుంభవృష్టి), ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడిన ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘోర విపత్తులో 38 మంది ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నామని, బాధితులకు అన్ని విధాలా అండగా ఉంటామని ప్రధాని భరోసా ఇచ్చారు. "కిష్ట్వార్ వరద బాధితులందరికీ సానుభూతి తెలియజేస్తు న్నాను. వారికోసం ప్రార్థిస్తున్నాను. సహాయక చర్యలు కొనసా గుతున్నాయి. అవసరమైన ప్రతి సహాయాన్ని అందిస్తాం" అని ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు.

## ఆపరేషన్ సిందూర్ చారిత్రాత్మకం

- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతినుద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి
- భారత రక్షణ చరిత్రలో ఆపరేషన్ సిందూర్ ఒక మైలురాయి
- సరిహద్దు ఆవల ఉగ్రవాద స్థావరాలను మన బలగాలు ధ్వంసం చేశాయి
- పహల్గామ్ దాడి పిరికిపందల చర్య, అత్యంత అమానుషం
- మేం కయ్యానికి కాలుదువ్వం, కానీ ప్రతీకారానికి వెనుకాడం
- రక్షణ రంగంలో ఆత్మనిర్భర్ భారత్ సత్తాకు ఇది నిదర్శనం
- పర్యావరణ పరిరక్షణపై ప్రతిఒక్కరూ దృష్టి పెట్టాలని సూచన



అమరావతి- సూర్య వాస్తవం, ఆగస్టు 14

భారత రక్షణ చరిత్రలో 'ఆపరేషన్ సిందూర్' ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కొనియాడారు. 79వ స్వాతంత్ర్య దినో త్సవం సందర్భంగా గురువారం జాతినుద్దేశించి ఆమె


- మిగతా 2లో..

## రాష్ట్ర ఆదాయం పెంచాలి..

- పన్ను ఎగవేతకు ఏఐతో చెక్
- ఆదాయార్జన శాఖలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 8శాతం ఆదాయ వృద్ధి లక్ష్యం
- కాంట్రాక్టర్లు రాష్ట్రంలోనే పెట్రోల్, డీజిల్ కొనేలా చర్యలు
- మద్యం ఆదాయం కన్నా ప్రజారోగ్యమే ప్రభుత్వానికి ముఖ్యం
- ఎర్రచందనం విక్రయాలతో రూ.1,500 కోట్ల ఆదాయంపై అంచనా
- భూముల విలువలు మార్కెట్‌కు అనుగుణంగానే ఉండాలని స్పష్టం

అమరావతి- సూర్య వాస్తవం, ఆగస్టు 14

గత ఏడాదితో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ఆదాయంలో 8 శాతం వృద్ధి నమోదు కానుందనే అంచనాలను పరిశీలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. ఆదాయార్జనలో మరింత శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర నిధులు, టాక్స్ డెవల్యూషన్‌పై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ఏపీ టాక్స్ ఇన్ఫర్మేషన్ సిస్టం ద్వారా పన్ను వసూళ్లను పర్యవేక్షించా లని, సేవల రంగం ద్వారా ఎక్కువ పన్ను ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. గురువారం నాడు ఆదాయార్జన శాఖలపై సచివాలయంలో అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. సొంత ఆదాయ వనరులు



పెంచుకునేందుకు అన్ని మార్గాలపైన దృష్టి పెట్టాలని సూచించిన ముఖ్యమంత్రి... రాష్ట్రంలో చేపట్టే కాంట్రాక్టు పనులకు వినియోగించే వాహనాల పెట్రోలు, డీజిల్ ఉత్పత్తులను

- మిగతా 2లో..

## రాగల 24 గంటల్లో పలు జిల్లాలకు 'ఫ్లాష్ ఫ్లడ్' ముప్పు

- బంగాళాఖాతంలో అల్పపీడనంతో కోస్తాంధ్రలో కుండపోత వర్షాలు
- కోస్తా, యానాంకు ఆకస్మిక వరద ముప్పు పొంచి ఉందని ఐఎండీ హెచ్చరిక
- ప్రకాశం బ్యారేజీకి 4 లక్షల క్యూసెక్కుల ప్రవాహం.. మొదటి ప్రమాద హెచ్చరిక జారీ
- కృష్ణా నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల సంస్థ సూచన
- వివిధ పోర్టులలో ప్రమాదసూచికలు..
- అధికార యంత్రాంగం పూర్తి అప్రమత్తం



అమరావతి- సూర్య వాస్తవం

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ కోస్తా తీరం అతలాకుతలమవుతోంది. ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న కుండపోత వర్షాలతో పలు జిల్లాల్లో జనజీవనం స్తంభించింది. ఈ నేపథ్యంలో, రానున్న 24 గంటల్లో కోస్తాంధ్ర, యానాం ప్రాంతాలకు

- మిగతా 2లో..

## ఇదే అసలైన ప్రజా తీర్పు

- పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయం
- గెలుపొందిన లతారెడ్డి, ముద్దుకృష్ణారెడ్డిలకు అభినందనలు తెలిపిన పవన్ కల్యాణ్
- గతంలో దాడులు, బెదిరింపులతో నామినేషన్లు వేయనీయలేదని ఆరోపణ
- 30 ఏళ్ల తర్వాత పులివెందులలో స్వేచ్ఛగా ఓటు వేసే అవకాశం కలిగిందన్న పవన్

2లో



## పులివెందులలో 30 ఏళ్ల తర్వాత స్వేచ్ఛ

- మంత్రి నారా లోకేశ్
- పులివెందుల, ఒంటిమిట్టలో టీడీపీ అభ్యర్థుల గెలుపు
- తిరోగమనాన్ని కాదని, పురోగతిని ఎంచుకున్నారన్న టీడీపీ నేత
- విజయం సాధించిన లతారెడ్డి, కృష్ణారెడ్డికి శుభాకాంక్షలు
- భారీగా తరలివచ్చి మద్దతిచ్చిన ప్రజలకు ధన్యవాదాలు



2లో


సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి


- రాహుల్-బాబు హాట్‌లైన్ వ్యాఖ్యలపె జగన్‌కు షర్మిల కౌంటర్
- మోదీ, అమిత్ షాతో జగన్‌కే అసలైన హాట్‌లైన్ ఉందని వ్యాఖ్యలు
- మోదీకి జగన్ దత్తపుత్రుడిలా మారారంటూ తీవ్ర విమర్శ
- అసెంబ్లీకి వెళ్లరు, పార్లమెంటులో మాట్లాడరు అని ఫైర్
- ప్రత్యేక హోదా, పోలవరంపై పోరాడే ధైర్యం లేదని ఎద్దేవా

## మీదొక పార్టీ... మీరొక నాయకుడు!



2లో

## పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ విక్టరీ

- విజేత లతారెడ్డికి ఫోన్ చేసి అభినందించిన నారా భువనేశ్వరి
- ఘనవిజయం సాధించిన బీటెక్ రవి అర్ధాంగి లతారెడ్డి
- పులివెందులలో గెలిస్తే జోష్ ఎక్కువ కదా అంటూ భువనేశ్వరి స్పందన
- మనం అందరం ఒకే కుటుంబం అంటూ వ్యాఖ్యలు

2లో



# చనిపోయిన ఓటర్లతో టీ తాగే ఛాన్స్ ఇచ్చారు..

(మొదటిపేజీ తరువాయి)

అందించినందుకు ఎన్నికల సంఘానికి ధన్యవాదాలు అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు బతికి ఉన్నప్పటికీ, బిహార్ ముసాయిదా ఓటరు జాబితాలో 'మృతిచెందినట్లు'గా తేలిన పలువురు ఓటర్లను రాహుల్ గాంధీ దిల్లీలోని తన నివాసానికి పిలిపించి మాట్లాడారు. అనంతరం దీనికి సంబంధించిన వీడియోను పోస్ట్ చేశారు. జీవితంలో అనేక ఆసక్తికర అనుభవాలు ఉన్నప్పటికీ, 'చనిపోయిన' వారితో టీ తాగే ఛాన్స్ ఎప్పటికీ రాలేదు. ఈ ప్రత్యేక అనుభవం కల్పించిన ఎన్నికల సంఘానికి ధన్యవాదాలు" అని రాసుకొచ్చారు. బిహార్‌లో ఓట్లను చోరీ కానివ్వబోమని తెలిపారు.

# జమ్మూకాశ్మీర్‌లో కుండపోత వర్షం

(మొదటిపేజీ తరువాయి)

జల ప్రళయంలో 38 మంది మృతి, మరణించారు. ఈ దుర్ఘటన నేపథ్యంలో, అధికారులు ప్రముఖ మచైల్ మాత యాత్రను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. మచైల్ మాత ఆలయానికి వెళ్లే మార్గంలో వాహనాలు ప్రయాణించడానికి వీలున్న చివరి గ్రామాల్లో చోసోటి ఒకటి కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే, పద్దార్ సబ్-డివిజన్‌లో ఉన్న ఈ గ్రామంలో ఆకస్మికంగా కురిసిన భారీ వర్షానికి జనజీవనం స్తంభించింది. సమాచారం అందుకున్న వెంటనే అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. జిల్లా డిప్యూటీ కమిషనర్ పంకజ్ కుమార్ శర్మ, ఎస్ఎస్పీ నరేష్ సింగ్ నేతృత్వంలో సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. సబ్-డివిజనల్ మేజిస్ట్రేట్ ఆధ్వర్యంలోని ఒక బృందం ఇప్పటికే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక కార్యక్రమాలను ప్రారంభించింది. సైన్యం, జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్డీఆర్ఎఫ్), రాష్ట్ర విపత్తు స్పందన దళం (ఎస్డీఆర్ఎఫ్) బృందాలు రంగంలోకి దిగి గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. ఘటనపై జమ్మూకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రాణనష్టం జరగడంపై విచారం ప్రకటిస్తూ, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. సహాయక చర్యలను మరింత వేగవంతం చేయాలని సివిల్ అడ్మినిస్ట్రేషన్, పోలీసు, సైనిక బలగాలను ఆదేశించినట్లు ఆయన 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా... కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో ఫోన్‌లో మాట్లాడారు. కిష్త్వార్‌లోని క్లిష్ట పరిస్థితులను, సహాయక చర్యల వివరాలను ఆయనకు వివరించారు. క్షేత్రస్థాయి నుంచి సమాచారం ఆలస్యంగా అందుతోందని, అందుబాటులో ఉన్న అన్ని వనరులను సహాయక చర్యల కోసం సమీకరిస్తున్నామని ఆయన అన్నారు. మరోవైపు, కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ కూడా ఈ ఘటనను ధృవీకరించారు. పరిపాలన యంత్రాంగం తక్షణమే స్పందించి సహాయక బృందాలను పంపిందని, నష్టాన్ని అంచనా వేస్తూ వైద్య సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నారని ఆయన వివరించారు.

# ఆపరేషన్ సిందూర్ చారిత్రాత్మకం

(మొదటిపేజీ తరువాయి)

ప్రసంగిస్తూ, ఉగ్రవాదంపై భారత్ అనుసరిస్తున్న కఠిన వైఖరిని స్పష్టం చేశారు. కశ్మీర్‌లోని పహల్గామ్ లో అమాయక యాత్రికులపై జరిగిన ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండించారు.

ఈ సంవత్సరం దేశం ఉగ్రవాద భూతాన్ని ఎదుర్కోవలసి వచ్చిందని రాష్ట్రపతి ఆవేదన వ్యక్తం చేశారు. "పహల్గామ్‌లో అమాయకులైన పర్యాటకులపై జరిగిన దాడి పిరికిపందల చర్య, అత్యంత అమానుషం" అని ఆమె అన్నారు. అయితే, ఈ దాడికి భారత్ అత్యంత వేగంగా, నిర్ణయాత్మకంగా బదులిచ్చిందని తెలిపారు. "మన సాయుధ బలగాలు స్పష్టమైన వ్యూహంతో, సాంకేతిక సామర్థ్యంతో సరిహద్దు ఆవల ఉన్న ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశాయి. ఉగ్రవాదంపై మానవాళి చేస్తున్న పోరాటంలో ఆపరేషన్ సిందూర్ చరిత్రలో నిలిచిపోతుంది" అని రాష్ట్రపతి వివరించారు. భారత్ తన పౌరుల రక్షణ విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ వెనుకాడబోదని ఆమె తేల్చిచెప్పారు. "మేము ఎప్పుడూ దురాక్రమణకు పాల్పడము, కానీ మా పౌరులను కాపాడుకోవడానికి, ప్రతీకారం తీర్చుకోవడానికి ఏమాత్రం సంకోచించము అనే విషయాన్ని ప్రపంచం గుర్తించింది" అని ముర్ము పేర్కొన్నారు. ఈ విషయాన్ని వివిధ దేశాలకు వివరించ డంలో పార్లమెంటరీ ప్రతినిధి బృందాలు కీలక పాత్ర పోషించాయని, ఇది దేశ ఐక్యతకు నిదర్శనమని ప్రశంసించారు. రక్షణ రంగంలో 'ఆత్మనిర్భర్ భారత్' సాధించిన పురోగతికి ఆపరేషన్ సిందూర్ ఒక పరీక్షలా నిలిచిందని రాష్ట్రపతి అభిప్రాయపడ్డారు. "మన దేశీయ తయారీ రంగం కీలక స్థాయికి చేరుకుంది. భద్రతా అవసరాల్లో చాలా వరకు మనం స్వయం సమృద్ధి సాధించాం" అని ఆమె తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రస్తావిస్తూ, డిజిటల్ చెల్లింపులు, పట్టణ మౌలిక వసతులు, వ్యవసాయ సంస్కరణల్లో దేశం సాధించిన ప్రగతిని అభినందించారు. అమృత్ వంటి పథకాలు, 4జీ కనెక్టివిటీ విస్తరణ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజల జీవితాలను మెరుగుపరిచాయని అన్నారు. పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, భూమి, నదులు, పర్వతాలు, జీవరాశులతో మన సంబంధాన్ని పునర్నిర్వచించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రసంగం చివరలో సైనికులు, పోలీసులు, ప్రభుత్వ ఉద్యోగులు, న్యాయవ్యవస్థ సభ్యులు, దౌత్యవేత్తలు, ప్రవాస భారతీయులకు ఆమె స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాగల 24 గంటల్లో పలు జిల్లాలకు

# 'ఫ్లాష్ ఫ్లడ్' ముప్పు

(మొదటిపేజీ తరువాయి)

ఆకస్మిక వరదలు (ఫ్లాష్ ఫ్లడ్స్) సంభవించే ప్రమాదం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా తూర్పుగోదావరి, గుంటూరు, కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాలతో పాటు యానాంలో ఈ ముప్పు అధికంగా ఉందని స్పష్టం చేయడంతో అధికార యంత్రాంగం తక్షణ చర్యలు చేపట్టింది. వర్షాల కారణంగా కృష్ణా నదికి వరద నీరు భారీగా వచ్చి చేరుతోంది. విజయవాడలోని ప్రకాశం బ్యారేజీ వద్ద వరద ప్రవాహం 4 లక్షల క్యూసెక్కులు దాటుతుండటంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. నదీ పరివాహక ప్రాంతాలు, లంక గ్రామాల్లో నివసించే ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ సూచించారు. ఎవరూ వరద నీటిలో ఈతకు వెళ్లవద్దని, చేపల వేట కోసం నదిలోకి ప్రవేశించవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. నాటు పడవలపై ప్రయాణాలు ప్రమాదకరమని హెచ్చరించారు. ముందుజాగ్రత్త చర్యగా కళింగపట్నం, విశాఖ, కాకినాడ, మచిలీపట్నం పోర్టులలో ప్రమాద సూచికలను ఏర్పాటు చేశారు.

ప్రస్తుత అల్పపీడనం శుక్రవారానికి మరింత బలపడి పశ్చిమ వాయవ్య దిశగా ఉత్తరాంధ్ర-ఒడిశా వైపు కదిలే అవకాశం ఉందని విశాఖ వాతావరణ కేంద్రం అధికారి జగన్నాథ్ కుమార్ తెలిపారు. దీని ప్రభావంతో కోస్తాంధ్రలో మరో వారం రోజుల పాటు వర్షాలు కొనసాగవచ్చని ఆయన అంచనా వేశారు. గురువారం నాడు శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం,

# రాష్ట్ర ఆదాయం పెంచాలి..

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రంలోనే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని కాంట్రాక్టు సంస్థలు పొరుగు రాష్ట్రాల్లో పెట్రోలియం ఉత్పత్తులు కొనుగోలు చేయటం వల్ల రాష్ట్ర ఆదాయం కోల్పోతున్నామని, దీనిని అధిగమించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.

### మద్య ఆదాయం కంటే ప్రజారోగ్యమే ముఖ్యం

కూటమి ప్రభుత్వానికి ఎక్సైజ్ ఆదాయం కంటే ప్రజారోగ్యమే ముఖ్యమని సీఎం స్పష్టం చేశారు. మరోవైపు, ఆర్థిక లావాదేవీలకు అనుగుణంగానే భూ రిజిస్ట్రేషన్ విలువలు ఉండాలని నిర్దేశించారు. క్రయ విక్రయాలును శాస్త్రీయంగా విశ్లేషించాలని... భూమి విలువలు పెంచుకుంటూ పోవటం సరికాదని అన్నారు. మార్కెట్ విలువలు, ప్రాపర్టీ డేటా కోసం డేటా అనలటిక్స్ వినియోగించాలని అన్నారు. పన్ను ఎగవేతలను గుర్తించడానికి, ప్రభుత్వ ఆదాయంలో లీకేజీలను అరికట్టేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను వినియోగించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు సమగ్ర ప్రణాళికలు చేయుండంతో పాటు సాంకేతిక వినియోగంపై దృష్టి సారించాలని సూచించారు.

### ఈవీలకు రాయితీల కొనసాగింపు

భూమి వివరాలను జీఐఎస్ ద్వారా ల్యాండ్ మ్యాపింగ్ చేయాలని, ఈ-రిజిస్ట్రేషన్లు, బౌండరీలను జీఐఎస్ సహాయంతో మ్యాప్ చేయాలని సూచించారు. వాహనాల పన్ను చెల్లింపులు సక్రమంగా జరిగేలా ఆర్టీజీఎస్, సీసీ కెమెరాలను ఉపయోగించాలని సీఎం స్పష్టం చేశారు. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించేందుకు ప్రస్తుతం ఇస్తున్న రాయితీని కొనసాగించాలని ఆదేశించారు. స్క్రాప్ వాహనాల పాలసీని కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా అమలు చేయాలని సీఎం సూచించారు. డ్రోన్, శాటిలైట్ టెక్నాలజీతో గనుల తవ్వకాలను గుర్తించి డేటా అనలటిక్స్ ద్వారా ఆదాయాన్ని పర్యవేక్షించాలని సీఎం స్పష్టం చేశారు.

### మున్సిపాలిటీల్లో ఆటో మ్యుటేషన్

ఆర్టీజీఎస్ ద్వారా వచ్చే వివరాలతో పాటు టెక్నాలజీ ఆధారంగా రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లలో ఆటో మ్యుటేషన్ జరగాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

మున్సిపల్ రికార్డుల్లో తప్పులు సవరించి జియో ట్యాగింగ్ చేయాలని సీఎం సూచించారు. ఆధార్, మొబైల్, ఎలక్ట్రిసిటీ డేటాను కూడా అనుసంధానించి పన్ను వసూళ్ల ప్రక్రియను పటిష్టంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. స్వామిత్వ సర్వే ద్వారా గ్రామకంఠాల గుర్తింపు ప్రక్రియ 2026 ఫిబ్రవరికి పూర్తి అవుతుందని అధికారులు తెలిపారు. పంచాయతీల్లో నిర్వహించే ఖాతాలను ఆడిట్ చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అటవీశాఖ వద్ద ఉన్న ఎర్రచందనం నిల్వలతో రూ.1,500 కోట్ల మేర ఆదాయం వచ్చే అవకాశముందని... అంతర్జాతీయ మార్కెట్‌లో ఎర్రచందనం విక్రయాలపై దృష్టి పెట్టాలన్నారు. వెదురు ఉత్పత్తుల ద్వారా ఆదాయం ఆర్జించే మార్గాలను కూడా చూడాలన్నారు.

- పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయం గెలుపొందిన లతారెడ్డి, ముద్దుకృష్ణారెడ్డిలకు అభినందనలు తెలిపిన పవన్ కల్యాణ్
- గతంలో దాడులు, బెదిరింపులతో నామినేషన్లు వేయనీయలేదని ఆరోపణ
- 30 ఏళ్ల తర్వాత పులివెందులలో స్వేచ్ఛగా ఓటు వేసే అవకాశం కలిగిందన్న పవన్

# ఇదే అసలైన ప్రజా తీర్పు

**అమరావతి- సూర్య వాస్తవం, ఆగస్టు 14**

కడప జిల్లా పులివెందుల, ఒంటిమిట్ట మండలాల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో కూటమి బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించడంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఇది కచ్చితంగా ప్రజాస్వామ్య విజయమని, ఎన్నో ఏళ్ల తర్వాత ఈ ప్రాంత ప్రజలు తమకు నచ్చిన వారికి ఓటు వేసుకోగలిగారని ఆయన అన్నారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. "జడ్పీటీసీ ఉప ఎన్నికల విజేతలకు అభినందనలు. పులి వెందుల, ఒంటిమిట్టల్లో ప్రజాస్వామ్యయుత పోటీ ద్వారా అసలైన ప్రజా తీర్పు వెలువడింది. పులివెందుల, ఒంటిమిట్ట మండలాల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో కూటమి బలపరిచిన టీడీపీ అభ్యర్థులు సాధించిన విజయం కచ్చితంగా ఆయా మండలాల ప్రజలకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుంది. ఆయా మండలాల్లో విజయం సాధించిన లతారెడ్డి, ముద్దుకృష్ణా రెడ్డిలకు హృదయపూర్వక అభినందనలు.

గత స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో... కనీసం నామినేషన్ కూడా వేయనీయలేదు. నామినేషన్ వేద్దామనుకొన్నవారిపై దాడులు చేసి బెదిరింపులకు పాల్పడ్డారు. ఏకగ్రీవాలకు వెసులుబాటు ఉంది కానీ... ఏకపక్షంగా సాగినప్పుడు ప్రజాస్వామ్యబద్ధమైన తీర్పు రాకపోవచ్చు. పులివెందులలో పోటీ ఉండటం వల్లే... ఓటర్లు పోలింగ్ కేంద్రానికి వెళ్ళి తమ తీర్పు వెల్లడించారు. ఇప్పటి వరకూ ఏకగ్రీవం పేరుతో ఎవరూ పోటీలో లేకుండా చేసుకొంటూ వచ్చారు. ఇప్పుడు ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలలో పోటీకి ఆస్కారం కలిగింది. మూడు దశాబ్దాల తరవాత స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు నచ్చినవారికి ఓటు వేసుకోగలిగామని పులివెందుల ఓటర్లు చెప్పారు అంటే అక్కడ ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో రాష్ట్రమంతా అర్థం చేసుకొంటోంది. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో నియమావళి ప్రకారం నామినేషన్ల ప్రక్రియ సాగింది. అభ్యర్థులు ప్రచారాలు చేసుకొన్నారు. పోలింగ్ సాగింది. ఎన్నికల నిర్వహణ మూలంగా ప్రజా తీర్పు స్పష్టంగా వెలువడింది.

ఈ ప్రక్రియ ఇష్టం లేని పార్టీ ప్రతి దశలో కవ్వింపు చర్యలకు దిగింది. ఎన్నికలు సాగటం నచ్చక, అసహనంతో ప్రభుత్వంపై ఇష్టారీతిన వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ అధికారులు, పోలీసులు సంయమనంతో వ్యవహరించారు. పోలింగ్ సందర్భంలో హింసకు తావు లేకుండా చర్యలు చేపట్టిన పోలీసు అధికారులు, సిబ్బంది, ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులకు అభినందనలు తెలియచేస్తున్నాను" అంటూ పవన్ కల్యాణ్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

## పులివెందులలో

# 30 ఏళ్ల తర్వాత స్వేచ్ఛ

**అమరావతి- సూర్య వాస్తవం, ఆగస్టు 14**

కడప జిల్లా పులివెందుల, ఒంటిమిట్టలో జరిగిన జడ్పీటీసీ ఉప ఎన్నికల ఫలితాలపై మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ స్పందించారు. దాదాపు 30 ఏళ్ల తర్వాత పులివెందులలో తొలిసారిగా నిజమైన ప్రజాస్వామ్య వాతావరణంలో ఎన్నికలు జరిగాయని, ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. ఇది ఎంతో కష్టపడి సాధించిన విజయమని అభినందించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. పులివెందుల, ఒంటిమిట్ట ప్రజలు తిరోగమనాన్ని కాదని, పురోగతికి పట్టం కట్టారని లోకేశ్ పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో టీడీపీ బలపరిచిన అభ్యర్థుల విజయం ఈ విషయాన్ని స్పష్టం చేస్తోందని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన మారెడ్డి లతారెడ్డి, ముద్దుకృష్ణారెడ్డిలకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. టీడీపీ అభ్యర్థులకు మద్దతుగా నిలిచేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఓట్లు వేసిన ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రజల మద్దతుతోనే ఈ విజయం సాధ్యమైందని లోకేశ్ పేర్కొన్నారు.

## పులివెందుల జడ్పీటీసీ

# ఉప ఎన్నికల్లో టీడీపీ విక్టరీ

**అమరావతి- సూర్య వాస్తవం, ఆగస్టు 14**

పులివెందుల జడ్పీటీసీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో బీటెక్ రవి అర్ధాంగి మారెడ్డి లతారెడ్డి తిరుగులేని విజయం సాధించడం పట్ల టీడీపీలో ఉత్సాహం ఉవ్వెత్తున ఎగసిపడుతోంది. ఇది కేవలం జడ్పీటీసీ ఉప ఎన్నికే అయినప్పటికీ, పరిస్థితుల నేపథ్యంలో ఎంతో ప్రాధాన్యత ఏర్పడగా... లతారెడ్డి ఘనవిజయంతో టీడీపీ అధినాయకత్వం సైతం సంతోషంలో మునిగితేలుతోంది. ఈ నేపథ్యంలో, ఏపీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి తాజాగా పులివెందుల విజేత మారెడ్డి లతారెడ్డికి స్వయంగా ఫోన్ చేసి అబినందనలు తెలిపారు. "లత గారూ.. మీరు సాధించిన విజయం పట్ల మేమెంతో హ్యాపీగా ఉన్నాం" అని అన్నారు. అందుకు లతారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. "థాంక్యూ అమ్మా... నా విజయానికి మీరు కూడా కారణం అమ్మా... అందరూ కలిసికట్టుగా కృషి చేశారమ్మా..." అంటూ వినమ్రంగా బదులిచ్చారు. అందుకు నారా భువనేశ్వరి స్పందిస్తూ... "అవును, ఈ విజయం అందరిదీ... ప్రతి ఒక్కరిదీ... అయినా పులివెందులలో గెలుపు అంటే ఇంకొంచెం జోష్ ఎక్కువ కదా! మీకు మరొక్కసారి శుభాభినందనలు... మనందరం ఒకే కుటుంబం" అని అన్నారు. "మీరు ఫోన్ చేసినందుకు చాలా సంతోషంగా ఉందమ్మా... జై తెలుగుదేశం" అంటూ లతారెడ్డి బదులిచ్చారు.

# మీదొక పార్టీ... మీరొక నాయకుడు!

**- రాహుల్-బాబు హాట్‌లైన్ వ్యాఖ్యలపె జగన్‌కు షర్మిల కౌంటర్**
**- మోదీ, అమిత్ షాతో జగన్‌కే అసలైన హాట్‌లైన్ ఉందని వ్యాఖ్యలు**
**- మోదీకి జగన్ దత్తపుత్రుడిలా మారారంటూ తీవ్ర విమర్శ**
**- అసెంబ్లీకి వెళ్లరు, పార్లమెంటులో మాట్లాడరు అని ఫైర్**
**- ప్రత్యేక హోదా, పోలవరంపై పోరాడే ధైర్యం లేదని ఎద్దేవా**

అమరావతి- సూర్య వాస్తవం, ఆగస్టు 14

వైసీపీ అధినేత జగన్ పై ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి, చంద్రబాబుకు మధ్య హాట్‌లైన్ ఉందంటూ జగన్ చేసిన వ్యాఖ్యలను ఆమె తీవ్రంగా ఖండించారు. అసలైన హాట్‌లైన్ జగన్‌కు, ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు మధ్యే ఉందని ఆమె ఎదురుదాడి చేశారు. మోదీకి దత్తపుత్రుడిగా మారి, రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారని, కనీసం అసెంబ్లీకి వెళ్లి ప్రజల సమస్యలపై మాట్లాడే ధైర్యం కూడా జగన్‌కు లేదని ఆమె విమర్శించారు.

గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడిన షర్మిల, జగన్ తీరుపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. "పచ్చకామెర్లు ఉన్నవారికి లోకమంతా పచ్చగానే కనిపిస్తుంది. తెరవెనుక రాజకీయాలు, పొత్తులు పెట్టుకోవడం జగన్‌కు అలవాటు కాబట్టే అందరూ అలాగే చేస్తారని అనుకుంటున్నారు. రాహుల్ గాంధీకి చంద్రబాబుతో ఎలాంటి హాట్‌లైన్ లేదు. ఈ హామీ మేము ఇవ్వగలం. మరి, మీకు మోదీ, అమిత్ షాలతో హాట్‌లైన్ లేదని బైబిల్‌పై ప్రమాణం చేసి చెప్పగలరా?" అని జగన్‌ను ఆమె నిలదీశారు. గత ఐదేళ్ల పాలనలో జగన్ పూర్తిగా బీజేపీకి దాసోహమయ్యారని షర్మిల ఆరోపించారు. "మోదీ మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తానని అధికారంలోకి వచ్చిన మీరు, ఆ తర్వాత అదే మోదీకి ఎన్నోసార్లు సాగిలపడ్డారు. బీజేపీ పార్లమెంటులో ప్రవేశపెట్టిన ప్రతి బిల్లుకు బేషరతుగా మద్దతు ఇచ్చారు. గంగవరం పోర్టు వంటి ఎన్నో విలువైన ప్రాజెక్టులను మోదీ మనుషులకు కట్టబెట్టారు. చివరికి బీజేపీ నేతలకు ఎంపీ పదవులు కూడా ఇచ్చారు. దీన్ని అక్రమ పొత్తు అనాలా? లేక రాజకీయ వ్యభిచారం అనాలా?" అని ఆమె ప్రశ్నించారు.దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి బీజేపీని ఒక మతతత్వ పార్టీగా అభివర్ణిస్తూ అన్ని వేదికలపైనా తీవ్రంగా వ్యతిరేకించారని షర్మిల గుర్తుచేశారు. కానీ, ఆయన కొడుకునని చెప్పుకునే జగన్, అదే బీజేపీకి దత్తపుత్రుడిగా మారడం సిగ్గుచేటని విమర్శించారు. ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మాణికం ఠాగూర్‌ను 'ఎవడు వాడు' అన్నట్లుగా జగన్ మాట్లాడటం ఆయన సంస్కారహీనతకు నిదర్శనమని మండిపడ్డారు. "మోదీకి వ్యతిరేకంగా పోరాడే దమ్ము మీకుందా అని మాణికం ఠాగూర్ విసిరిన సవాలుకు ఇప్పటికీ సమాధానం చెప్పలేదు. మీకు దమ్ముంటే అసెంబ్లీకి వెళ్లి లిక్కర్ స్కామ్‌పై సంజాయిషీ ఇవ్వండి. నాసిరకం బ్రాండ్లకు ఎందుకు అనుమతి ఇచ్చారో, నగదు రూపంలోనే ఎందుకు అమ్మకాలు జరిపారో వివరించండి" అని డిమాండ్ చేశారు. అసెంబ్లీకి వెళ్లే దమ్ము లేదని, పార్లమెంటుకు వెళ్లి ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు ఎత్తు గురించి అడిగే ధైర్యం లేదని ఎద్దేవా చేశారు. ప్రజల కోసం అసెంబ్లీలో, దేశం కోసం పార్లమెంటులో పోరాడలేరు కానీ... మీదొక పార్టీ, మీరొక నాయకుడు... అంటూ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

# సంపాదకీయం

## డాగ్ డ్రామాలకు తెరపడినట్టేనా



సుప్రీంకోర్టు తీర్పు ఒక్కటే దేశంలో పెద్ద డ్రామాకు కారణమైపోయింది. దేశరాజధాని ఢిల్లీలో ఒక్క వీధి కుక్క కూడా కన్పించరాదని, షెల్టర్ హోమ్‌లకు తరలించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలు ప్రకంపనలు రేపుతున్నాయి. జంతు ప్రేమికులతో పాటు పలువురు సెలబ్రిటీలు సుప్రీం నిర్ణయాన్ని తప్పుపడుతున్నారు. ఇది ఆచరణ సాధ్యం కాదన్నారు. మాజీ కేంద్ర మంత్రి మేనకాగాంధీ. కుక్క కాట్లు దడ పుట్టిస్తున్న వైనంపై మరోసారి చర్చ మొదలైంది. దేశ సర్వోన్నత న్యాయ స్థానమైన సుప్రీంకోర్టు దిల్లీ ప్రభుత్వానికి ఇచ్చిన ఆదేశాలతో ఈ అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. దేశ రాజధాని దిల్లీలో దాదాపు 55వేలకుపైగా వీధి కుక్కలు ఉండగా, 5వేల వీధికుక్కల కోసమే షెల్టర్ల ఏర్పాటుకు సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చింది. దీంతో 8 వారాల్లోగా డాగ్ షెల్టర్లను ఏర్పాటుచేసే పనిని దిల్లీ మున్సిపల్ వ్యవహారాల విభాగం మొదలుపెట్టింది. కోపంతో, అహేతుకంగా సుప్రీంకోర్టు ఈ ఆదేశాలను ఇచ్చిందని జంతుహక్కుల కార్యకర్త, బీజేపీ నాయకురాలు మేనకాగాంధీ విమర్శించారు. తీర్పు ఏమంటుందో కూడా చదవకుండానే కొందరు సెలబ్రిటీలు "ఓహ్ మై గాడ్? డాగీ లవర్స్, రైజ్ అండ్ ప్రొటెస్ట్!" మోడ్‌లోకి వెళ్లిపోయారు. తీర్పు ఏమిటంటే? ఢిల్లీ పరిధిలో వీధి కుక్కలను సురక్షితంగా ప్రత్యేక షెల్టర్లలో ఉంచండి. రోడ్ల మీద తిరగనివ్వకండి. అంతే! కానీ వీరి రియాక్షన్ చూస్తే, సుప్రీంకోర్టు "ఇవన్నీ ఎగుమతి చేసి మంగళగ్రహానికి పంపించాలి" అన్నట్లుంది. ఇన్స్టాగ్రామ్ స్టోరీస్, ట్విట్టర్ థ్రెడ్స్, ఫోటోషూట్‌లతో కుక్కల పట్ల తమ "దయ"ని ఎగుమతి చేస్తూ ఉన్నారు.

ఎవరో ఒకరు కాఫీ మగ్ పట్టుకుని, పక్కన ఫ్లఫీ కుక్కతో "స్టాప్ కేనైన్ క్రైమ్" అని హ్యాష్‌ట్యాగ్? మరొకరు బ్లాక్ అండ్ వైట్ సెల్ఫీతో "డాగ్స్ ఆర్ పీపుల్ టూ" అంటూ పోస్ట్? ఇంకొకరు ఏకంగా "రేపిస్టుల్ని వదిలేస్తారు, కుక్కల్ని మాత్రం?" అనే హ్యాష్‌ట్యాగ్ వేసి రివల్యూషనరీగా ఫీల్ అవుతున్నారు. ఇళ్లలో పెంచుకునే కుక్కలకే ఈ స్థాయి జాగ్రత్తలు ఉంటే, వీధికుక్కల పరిస్థితి ఎలా ఉంటుందో అందరికీ తెలుసు. పిల్లల్ని స్కూల్‌కు పంపేటప్పుడు, ఉదయం జాగింగ్‌కి వెళ్లేటప్పుడు, లేదా పేపర్ తీసుకురావడానికి బయటకు వస్తే, ఒక్కసారిగా "బౌ? బౌ? బౌ?" అంటూ 6 మంది గుంపుగా చుట్టేస్తే వచ్చే ఫీల్‌కి ఈ స్టైల్-పోస్ట్‌లో చోటు ఎక్కడ?"రోడ్డుపై కుక్కలకు ఆహారం పెడితే ఎందుకు ఇంటికి తీసుకెళ్లి పెట్టరని?" ఈ ప్రశ్న విన్న వెంటనే చాలామంది సెలబ్రెటీల నోటి వెంట మాట రాదు.. "ఓ? ఆ? మా ఇంట్లో స్పేస్ లేదు".. "మేము లవ్ చేస్తాం కానీ హ్యాండిల్ చేయలేం" అంటారు. ఇంకొందరు "ఫ్లాట్స్‌లో పెట్స్ ఆలౌడ్ కాదు" ఇలా సమాధానమిస్తారు. మొత్తానికి వీరందరికీ కుక్కల మీద ప్రేమ ఉంది, కానీ రిమోట్ కంట్రోల్ ప్రేమ.. దూరం నుంచే ఫీల్ అవ్వాలి. ఈ డాగ్-డ్రామా చూస్తుంటే, వీధికుక్కల సమస్య కన్నా వీధి సెలబ్రిటీల సమస్య ఎక్కువగా ఉంది అనిపిస్తుంది. కుక్కల్ని నిజంగా ప్రేమిస్తే? ఒక్కొక్కరు నాలుగు కుక్కలు దత్తత తీసుకుంటే ఔఅఖీలోని సమస్య సాల్వ్ అయిపోతుంది.

కానీ అలా చేయటానికి ఎవరికీ టైమ్ లేదు. కుక్కల కోసం కన్నీరు కార్చటానికి మాత్రం టైమ్ కేటాయిస్తారు? ఎందుకంటే అది కెమెరా ఫ్రెండ్లీ కాబట్టి!భారత రాజ్యాంగం చాలా మహోన్నతమైంది. అది మూగజీవాలు, జంతువుల పరిరక్షణకు కూడా అత్యంత ప్రాధాన్యత ఇచ్చింది. జంతువుల సంక్షేమం, పరిరక్షణతో పాటు, వాటికి వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థలకు కేటాయిస్తున్నామని రాజ్యాంగంలోని ఆర్టికల్ 246(3) చెబుతోంది. యానిమల్ బర్త్ కంట్రోల్ (ంఃఅ) కార్యక్రమం ద్వారా వీధి కుక్కల నియంత్రణకు స్థానిక సంస్థలు చర్యలు చేపట్టాలని రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 (డబ్ల్యూ), ఆర్టికల్ 246 అంటున్నాయి."కుక్క కాటు కేసులు దేశంలో పెరిగిపోతుండటం ఆందోళనకర అంశం. దీనివల్ల ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. తీవ్రమైన భయాన్ని వీధి కుక్కలు సృష్టిస్తున్నాయి. ఈ పరిస్థితిని ఆపాలి. దిల్లీ, జాతీయ రాజధాని ప్రాంతం (ఔఅఖీ)లోని వీధి కుక్కలను పట్టుకొని, ప్రత్యేకమైన డాగ్ షెల్టర్లకు తరలించాలి. ఇందుకోసం దిల్లీ మున్సిపల్ విభాగం 5వేల డాగ్ షెల్టర్లను 8 వారాల్లోగా ఏర్పాటు చేయాలి. కుక్కలకు బర్త్ కంట్రోల్ ఆపరేషన్లు చేసేందుకు అవసరమైన మానవ వనరులను, పశు వైద్యులను సమకూర్చుకోవాలి. డాగ్ షెల్టర్లు వేదికగా దీర్ఘకాలం పాటు కుక్కల పోషణ కోసం ఏర్పాట్లు చేయాలి. ఆసక్తి కలిగిన వారికి వాటిని దత్తత ఇచ్చే ప్రణాళికలను సైతం సిద్ధం చేసుకోవాలి" అని తాజాగా సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది.మనదేశంలో నిత్యం ఎంతోమందిని వీధికుక్కలు కరుస్తున్నాయి. అవి కరవడంతో కొందరు రేబిస్ వ్యాధి బారినపడుతున్నారు. మరికొందరు సకాలంలో చికిత్స అందక చనిపోతున్నారు. పలువురు తీవ్ర గాయాలతో సతమతం అవుతున్నారు. 2022 సంవత్సరం నుంచి 2024 సంవత్సరం మధ్యకాలంలో భారత్‌లో దాదాపు 89 లక్షలకుపైగా కుక్క కాటు కేసులు నమోదయ్యాయి.

2022లో 21.8 లక్షలు, 2023లో 30.5 లక్షలు, 2024లో 37.1 లక్షల కుక్క కాటు కేసులు నమోదవడం గమనార్హం. అంటే ఈ కేసులు ఏటా పెరుగుతూపోయాయి. ఆ మూడేళ్లలో దేశంలో ఏకంగా 45 శాతం మేర కుక్కకాటు ఘటనలు పెరిగాయి. 2022-2024 మధ్యకాలంలో అత్యధికంగా కుక్క కాటు కేసులు నమోదైన టాప్-10 రాష్ట్రాల్లో మహారాష్ట్ర (13.5 లక్షలు), తమిళనాడు (12.8 లక్షలు), గుజరాత్(8.40 లక్షలు), కర్ణాటక(7.57 లక్షలు), ఆంధ్రప్రదేశ్(6.49 లక్షలు), బిహార్(6.47 లక్షలు), ఉత్తరప్రదేశ్(5.85 లక్షలు), తెలంగాణ(3.33 లక్షలు), రాజస్థాన్ (3.32 లక్షలు), ఒడిశా (3.25 లక్షలు) ఉన్నాయి.2022-2024 మధ్యకాలంలో లద్దాఖ్, మిజోరం, నాగాలాండ్, అండమాన్ నికోబార్‌లలో 10వేలలోపే కుక్కకాటు కేసులు నమోదయ్యాయి. ఈ వ్యవధిలో లక్షద్వీప్‌లో ఒక్క కుక్కకాటు కేసు కూడా నమోదు కాకపోవడం గమనార్హం.కుక్క కాటుకు గురైన వారికి ఇన్ఫెక్షన్ వల్ల రేబిస్ వ్యాధి వచ్చే ముప్పు ఉంటుంది. దీనివల్ల ఏటా ప్రపంచవ్యాప్తంగా దాదాపు 59వేల మరణాలు సంభవిస్తుంటాయి. 2022 సంవత్సరం నుంచి 2024 సంవత్సరం మధ్యకాలంలో భారత్‌లో 125 మంది రేబిస్‌తో చనిపోయారు. ఈ మరణాలు అత్యధికంగా సంభవించిన టాప్-10 రాష్ట్రాల్లో మహారాష్ట్ర (35), కర్ణాటక (12), మధ్యప్రదేశ్ (9), తమిళనాడు (9), ఉత్తరప్రదేశ్ (9), బిహార్ (6), మణిపూర్ (6), హిమాచల్ ప్రదేశ్ (5), మేఘాలయ (5), ఆంధ్రప్రదేశ్ (4) ఉన్నాయి. మహారాష్ట్రలో 2022లో 7, 2023లో 14, 2024లో 14 రేబిస్ మరణాలు చోటుచేసుకున్నాయి.

# పొత్తుల లెక్కలు మారుతున్నాయా...

**విశాఖపట్టణం - సూర్య వాస్తవం**

ఏ రాజకీయ పార్టీల మధ్య అయినా పొత్తులు శాశ్వతం కాదు. లాభనష్టాలను వేసుకొని.. రాజకీయంగా కలిసివచ్చే అంశాలను పరిగణలోకి తీసుకొని మాత్రమే పొత్తులు కొనసాగు తాయి. తమ పార్టీకి.. పార్టీని నమ్ముకున్న నేతలకు న్యాయం జరిగితేనే ఆ పొత్తులకు అర్థం ఉంటుంది. అదే సమయంలో ఉమ్మడి శత్రువు బలంగా ఉన్నప్పుడు కూడా పొత్తు పదిలంగా ఉంటుంది. అయితే ఆ పొత్తు వల్ల ప్రయోజనాలు ఉంటేనే రాజకీయ పార్టీలు కలుస్తాయి. వికటిస్తాయంటే మాత్రం కఠిన నిర్ణయాలు తీసుకుంటాయి. అయితే ప్రస్తుతం ఏపీలో మూడు పార్టీల మధ్య గట్టి పొత్తు ఉంది. టిడిపి, జనసేన, బిజెపి పొత్తు కుదుర్చుకొని సూపర్ విక్టరీ సాధించాయి. అయితే వచ్చే ఎన్నికల నాటికి ఈ పొత్తు ఉంటుందా? అంటే మాత్రం ఉంటుంది అని ఆయా పార్టీలు చెబుతున్నాయి. కానీ ఒక్కోసారి పరిస్థితులు అనుకూలించకపోతే ఈ పొత్తులు విచ్ఛిన్నం కావడం ఖాయం. అయితే 2029 నాటి పరిస్థితులకు అనుగుణంగానే ఈ మూడు పార్టీల మధ్య పొత్తు కొనసాగే అవకాశం ఉంది.ఏపీలో స్థిరమైన ప్రభుత్వం కొనసాగుతుందని.. మరో 15 ఏళ్ల పాటు కూటమి ప్రభుత్వం ఉంటేనే ప్రజలకు మంచి పాలన అందించగలమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చెబుతున్నారు. ఎట్టి పరిస్థితుల్లో జగన్మోహన్ రెడ్డిని అధికారంలోకి రానివ్వనని హెచ్చరిస్తున్నారు. అయితే ఆయన సంకల్పంలో బలం ఉండవచ్చు కానీ.. పరిస్థితుల్లో మార్పులు వస్తే మాత్రం ఆయన నిర్ణయాలు మారే అవకాశం ఉంది. జనసేన శత శాతం విజయాన్ని సొంతం చేసుకుంది. 21 అసెంబ్లీ, రెండు పార్లమెంటు నియోజకవర్గం పోటీ చేసి అన్నిచోట్ల గెలుపొందింది. అయితే కేవలం 6% ఓటు బ్యాంకు ఉన్న జనసేన విజయం వెనుక తెలుగుదేశం పార్టీ ఓటు బ్యాంకు ఉందన్నది స్పష్టం. అయితే 100 స్ట్రైక్ రేటుతో



జనసేనలో ఆత్మవిశ్వాసం పెరిగింది. అయితే అదంతా మా బలంతోనే నన్న వాదన టిడిపి నుంచి ఉంది. అయితే ఆ రెండు పక్షాల మధ్య వాదన పెరిగితే మాత్రం వివాదాలు చెలరేగే అవకాశం ఉంది.ఎవరు లేదన్నా.. తెలుగుదేశం పార్టీపై స్పష్టమైన పట్టు సాధించారు నారా లోకేష్. పూర్తిస్థాయిలో పట్టు బిగించారు కూడా. ఆయన చుట్టూ యువ బృందం పెరిగింది. భవిష్యత్తు వ్యూహరచనలో ఆ టీం ఉంది. తప్పకుండా వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి మాదిరిగా ఒంటరిగా బరిలో దిగుదామని ఒక వాదనను తెరపైకి ఎత్తిస్తోంది ఆ యువ టీం. టిడిపి బలమైన పార్టీ అని.. క్షేత్రస్థాయిలో మంచి బలం ఉందని.. 2024 ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసినా విజయం సాధించి ఉండేదని నమ్మకంగా చెబుతోంది ఆ యువ బృందం. ఒకవేళ ఎన్నికల ముంగిట అదే నమ్మకం పెరిగితే మాత్రం అకస్మాత్తుగా టిడిపి ఒంటరి పోరుకు దిగే అవకాశం ఉంది.ప్రస్తుతం జాతీయస్థాయిలో బిజెపి ప్రత్యర్థి పార్టీలు దూకుడు పెంచుతున్నాయి.

కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ నాయకత్వానికి ఇప్పుడిప్పుడే మద్దతు పెరుగుతోంది. అయితే రాహుల్ గాంధీ ప్రభావం పెరిగితే మాత్రం.. మోడీ హవా తగ్గే అవకాశం ఉంది. తప్పకుండా అప్పుడు చంద్రబాబు పునరాలోచనలో పడతారు.

చంద్రబాబు బిజెపితో పొత్తు రికార్డు చూస్తే ఒక్కోసారి ఒక్కోలా ఉంటుంది. 1999లో బిజెపితో పొత్తు పెట్టుకుని గెలిచారు. 2004లో పొత్తు పెట్టుకున్నా ఓడిపోయారు. 2014లో మరోసారి పొత్తు పెట్టుకుని అధికారంలోకి వచ్చారు. 2019లో పొత్తు కుదుర్చుకోలేదు. 2024లో మాత్రం పొత్తు పెట్టుకుని అధికారంలోకి వచ్చారు. బిజెపి విషయంలో ఒక్కటి నిజం. ఆ పార్టీ బలంగా ఉన్నప్పుడు పొత్తు పెట్టుకుంటేనే ఫలితముంటుంది. లేకుంటే ఆ పార్టీపై ఉన్న వ్యతిరేకత సైతం పని చేస్తుంది. జాతీయస్థాయిలో బిజెపి పై వ్యతిరేకత ప్రారంభం అయితే.. యాంటీ సెంటిమెంట్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. తద్వారా వంటరి పోరాటానికి చంద్రబాబు జై కొట్టే అవకాశం ఉందిఒక్కోసారి పొత్తు అనేది వికటిస్తుంది. సీట్ల సర్దుబాటుతో పాటు నేతలందరినీ సంతృప్తి పరచకపోతే ఇబ్బందికర పరిస్థితులు వస్తాయి. 2029 నాటికి నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుంది. మరో 50 సీట్లు అదనంగా పెరుగుతాయి. 225 స్థానాలు ఉంటాయి. అటువంటి ప్పుడు కచ్చితంగా జనసేన 50 అసెంబ్లీ సీట్ల వరకు డిమాండ్ చేస్తుంది. బిజెపి సైతం తమ ప్రాతినిధ్యం పెంచుకోవాలని చూస్తుంది. అయితే ఆ రెండు పార్టీలకు సీట్లు కేటాయిస్తే టిడిపిలో ఆశావాహులు నిరాశకు గురి కావడం ఖాయం. పోనీ జనసేనకు సీట్లు తగ్గించి ఇస్తే.. ఆ పార్టీలో టికెట్ల కోసం చేరిన వైసీపీ నేతల పరిస్థితి ఏంటి? అంటే కలిసి ఉండి ఇబ్బంది పడడం కంటే.. వేరువేరుగా పోటీ చేసి.. గెలిచిన తర్వాత పొత్తు పెట్టుకుందామన్న ప్రతిపాదన కూడా వచ్చే అవకాశం ఉంది. అయితే ఎన్నికలకు ఇంకా సమయం ఉంది. ఏ పరిణామాలు చోటు చేసుకుంటాయో చూడాలి.


# రంగంలోకి మంత్రుల కమిటీ

## సూచనలు కోరుతున్న బృందం

**గుంటూరు- సూర్య వాస్తవం**

ఏపీ ప్రభుత్వం ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది. వైసీపీ హయాంలో చేపట్టిన జిల్లాల పునర్వ్యవస్థీకరణ, కొత్త జిల్లాల ఏర్పాటులో సమస్యలు ఉన్నాయంటూ.. వారి పరిష్కారం కోసం మంత్రుల కమిటీని ఏర్పాటు చేసింది. జిల్లా, మండలం, గ్రామాల పేర్లు, సరిహద్దుల మార్పులపై ఈ కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటైంది. ఈ మంత్రివర్గ ఉప సంఘం తొలిసారిగా సమావేశమైంది. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై చర్చించారు. అనంతరం సెప్టెంబర్ 15వ తేదీ నాటికి సీఎం చంద్రబాబుకు నివేదిక సమర్పించాలని నిర్ణయించారు.ఏపీలో జిల్లాల పేర్లు, సరిహద్దుల మార్పులు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇందుకోసం సీఎం నారా చంద్రబాబు నాయుడు మంత్రివర్గ ఉప సంఘం కూడా ఏర్పాటు చేశారు. ఏపీ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ నేతృత్వంలో ఏడుగురు మంత్రులతో మంత్రుల కమిటీ ని ఏర్పాటు చేశారు.

ఈ నేపథ్యంలో మంత్రుల కమిటీ ఈ విషయం మీద అధ్యయనం జరపనుంది. అనంతరం సీఎం చంద్రబాబుకు నివేదిక సమర్పిస్తారు. చంద్రబాబు ఆ నివేదికను పరిశీలించిన అనంతరం కేబినేట్ భేటీలో చర్చించి ఆపై నిర్ణయం తీసుకుంటారు. ఇంత ప్రక్రియ జరగాల్సి ఉంది. అయితే మంత్రుల కమిటీ సీఎం చంద్రబాబుకు ఎప్పుడు నివేదిక సమర్పిస్తారనే దానిపై క్లారిటీ వచ్చింది.గ్రామాలు, మండలాలు, జిల్లాల పేర్లు , సరిహద్దుల మార్పులపై ఏర్పాటైన మంత్రుల కమిటీ తొలిసారిగా బుధవారం సమావేశమైంది. జిల్లాల పునర్వ్యవస్థీకరణ సమస్యల




పరిష్కారంపై కేబినెట్ సబ్ కమిటీ చర్చించింది. అనగాని సత్యప్రసాద్‌తో పాటుగా మంత్రులు నారాయణ, వంగలపూడి అనిత, నిమ్మల రామానాయుడు, బీసీ జనార్ధన్ రెడ్డి, సత్యకుమార్ యాదవ్, నాదెండ్ల మనోహర్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. వివిధ అంశాలపై చర్చించిన మంత్రులు.. సెప్టెంబర్ 15 నాటికి నివేదికను సీఎం చంద్రబాబుకు అందించాలని నిర్ణయించారు. మరోవైపు డిసెంబర్ 31లోగా జిల్లాల పేర్లు, సరిహద్దుల మార్పుల ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే వచ్చే నెల 15వ తేదీ నాటికి ముఖ్యమంత్రి చేతికి నివేదిక అందించనున్నట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.ఇందులో భాగంగా ఆగస్ట్ 29, 30 తేదీల్లో మంత్రుల బృందం ఉమ్మడి జిల్లాలలో పర్యటించనుంది. మంత్రుల కమిటీ రెండు గ్రూపులుగా జిల్లా కేంద్రాల్లో పర్యటిస్తుంది. ఈ పర్యటనలో ప్రజాప్రతినిధులు, ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారు. అలాగే ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి వచ్చిన సూచనలు, వినతులను వీటితో కలిపి.. సెప్టెంబర్ 15వ తేదీ నాటికే నివేదికను సీఎంకు అందజేస్తారు. మరోవైపు గ్రామాలు, మండలాలు, జిల్లాల పేర్లు, సరిహద్దుల మార్పులపై ప్రజలు తమ వినతులను జిల్లా కలెక్టర్లకు అందజే యవచ్చు. ఇందుకు సెప్టెంబర్ రెండో తేదీ ఆఖరు అని మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. పేర్లు, సరిహద్దుల మార్పు అంశంతో పాటుగా కొత్త జిల్లాల ఏర్పాటు విషయాన్ని కూడా పరిశీలిస్తామని చెప్పారు. అయితే నియోజకవర్గాలతో సంబంధం లేదని క్లారిటీ ఇచ్చారు.మరోవైపు ప్రజలకు అందుబాటులో ఉండటం, పరిపాలనా సౌలభ్యం, ప్రభుత్వానికి ఆదాయం పెంచటం లక్ష్యంగా మంత్రుల కమిటీ సూచనలు ఉంటాయని అనగాని సత్యప్రసాద్ వివరించారు. మరోవైపు మంత్రుల కమిటీ సమావేశం సందర్భంగా 15 మంది జిల్లా, మండల, గ్రామాల పేర్లు, సరిహద్దుల మార్పుపై కేబినెట్ సబ్ కమిటీకి తమ వినతులను సమర్పించారు. గుంటూరు లేదా పల్నాడు జిల్లాకు గుర్రం జాషువా పేరు పెట్టాలని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ వినతి పత్రం సమర్పించారు. అలాగే బాపట్ల జిల్లా కేంద్రాన్ని చీరాలకు మార్చాలని కొందరు, బాపట్ల జిల్లాకు దుగ్గిరాల గోపాల క్రిష్ణయ్య పేరు పెట్టాలని మరికొంతమంది కోరారు. ఇక శ్రీకాకుళం జిల్లా మురపాక నుంచి వచ్చిన కొంతమంది గ్రామస్థులు.. తమ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని కోరారు.

# టీడీపీ వ్యూహంలోనే జగన్ ప్రయాణం

**కడప - సూర్య వాస్తవం**

పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల బరి నుంచి తొలుత వైసీపీ తప్పుకుంటుందన్నప్రచారం జరిగింది. అయితే జగన్ మాత్రం వ్యూహాత్మకంగా వ్యవహరించా రంటు న్నారు. ఇప్పుడు జరిగే ఉప ఎన్నికల్లో టీడీపీ దౌర్జన్యాలు తెలిస్తే కడప ప్రజలు ఒకింత పార్టీపై సానుభూతి వ్యక్తం చేస్తారన్న అంచనాలు వినపడుతు న్నాయి. గతంలోనూ కుప్పం నియోజకవర్గంలో ఇలాంటి చర్యలకే పాల్పడి నందున ఆ ఎఫెక్ట్ చిత్తూరు జిల్లా మొత్తం వ్యాపించింది. నాటు వైసీపీనేతలు చేసిన పనికి జిల్లా వ్యాప్తంగా టీడీపీకి పెద్దయెత్తున సానుభూతి కనిపించింది. ఒకర కంగా చెప్పాలంటే చిత్తూరు జిల్లామాత్రమే కాదు.. చంద్రబాబు అరెస్ట్,కుప్పం నియో జకవర్గంలో వ్యవహ రించిన తీరు రాష్ట్ర వ్యాప్తంగా 2024 ఎన్నికల్లో కనిపించింది.చిత్తూరు జిల్లాల్లో మొన్నటి ఎన్నికల్లో వైసీపీకి కేవలం రెండు సీట్లు మాత్రమే లభించాయి. మిగిలిన వన్నీ కూటమి ఖాతాలో పడ్డాయి. అలాగే కడప జిల్లాలో పదినియోజక వర్గాలుంటే మూడు అసెంబ్లీ సీట్లకే ఫ్యాన్ పార్టీ పరిమిత మయింది. మిగిలిన ఏడు స్థానాలను కూటమి గెలుచుకుంది.ఇకరాయలసీమలోని కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో పెద్దగా ఫ్యాన్ పార్టీకి సీట్లు లభించలేదు. ఇందుకు ప్రధానంగా అనేక కారణాలున్నప్పటికీ ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో తాడిపత్రి మినహా మిగిలిన చో?ట్ల నాడు అధికారంలో ఉన్న వైసీపీ గెలుచుకుంది. నాడు స్థానిక సంస్థల ఫలితాలో సంతృప్తి పడింది కానీ, తర్వాత జరిగిన ఎన్నికల్లో టీడీపీకి లాభించింది. ఇప్పుడు అదేరకమైన వ్యూహాన్ని వైఎస్ జగన్ కూడా అవలంబిస్తున్నారని పార్టీ నేతలు అంటున్నారు. బరి నుంచి తప్పుకుంటే తాము ఓటమికి భయపడి పోటీ నుంచి తప్పుకునట్లవుతుందని, అదే పోటీ చేస్తే వారు పోలీసులతో అధికార దుర్వినియోగానికి దిగడంతో పాటు ఓటర్లను అడ్డుకోవడంతో పాటు మంత్రులు,



ఎమ్మెల్యేలను పోలింగ్ కేంద్రాల వద్ద మోహరించడంతో పాటు పోలింగ్ ఏజెంట్లను కూడా వైసీపీని అనుమ తించకపోవడంతో భవిష్యత్‌లో ఇది తమకు రాజకీ యంగా లాభిస్తుందని అంచనా వేసి ఎన్నికల బరిలోకి జగన్ తన పార్టీ అభ్యర్థిని దించినట్లు తెలిసింది. మొత్తం మీద జగన్ వ్యూహం వచ్చే ఎన్నికల్లో ఏవిధమైన ఫలితాలు వస్తాయన్నది తెలియ కున్నా, ఎంతో కొంత సానుభూతిమాత్రం వస్తుందని గట్టిగా నమ్ముతున్నారు

# తెలుగుదేశం.. కార్యకర్తల పార్టీ

- ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం
- నామినేటెడ్ పదవుల్లో కార్యకర్తలకు గుర్తింపు - పార్టీ కోసం కష్టపడ్డ వారికి నామినేటెడ్ పదవుల్లో చోటు కల్పించిన చంద్రబాబు- కుప్పం నియోజకవర్గానికి చెందిన వివిధ నామినేటెడ్ పోస్టుల భర్తీ



**కుప్పం- సూర్య వాస్తవం, ఆగస్టు 14 :** తెలుగుదేశం పార్టీని తమ భుజస్కందాలపై మోస్తూ పార్టీ మనుగడ కోసం కష్టపడుతున్న కార్యకర్తల కష్టాన్ని గుర్తించి వారికోసం ఎనలేని సేవలందించేది తెలుగుదేశం పార్టీ ఒకటేనని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. కుప్పం నియోజకవర్గ పరిధిలో ఇప్పటివరకు వివిధ నామినేటెడ్ పదవులు అసంపూర్తిగా ఉండడంతో వాటిని పార్టీ కోసం కష్టపడిన వారికి ప్రధానంగా కార్యకర్తలను దృష్టిలో ఉంచుకొని నామినేటెడ్ పదవులను కేటాయించడం జరిగిందని ఆయన తెలిపారు. రాష్ట్ర ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం మీడియాతో మాట్లాడుతూ దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కష్టంతో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ప్రజాసేవలో నిమగ్నమై ఉందని అన్నారు. ముఖ్యమంత్రి నుంచి కార్యకర్త స్థాయి వరకు పార్టీ కోసం ఎనలేని కృషి చేసిన వారికి గుర్తింపునిస్తూ నేడు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు నామినేటెడ్ పదవులను కేటాయించడం హర్షణీయమన్నారు. ఇదిలా ఉండగా కుప్పం నియోజకవర్గ పరిధిలో నామినేటెడ్ పదవులు వరించిన వారికి ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం లు అభినందనలు తెలియజేశారు. కాగా కుప్పం మార్కెటింగ్ కమిటీ (కెఎంసి), పలమనేరు- కుప్పం- మదనపల్లి అర్బన్ డెవలప్మెంట్ అథార్టీ,రెస్కో, కుప్పం ప్రాంతీయ వైద్యశాల ఆసుపత్రి కమిటీ వైస్ చైర్మన్ సహ వివిధ పదవులను భర్తీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా వలమనేరు-కువ్వం-మదనపల్లి అర్బన్ డెవలప్మెంట్ అథార్టీ ఛైర్మన్ గా డాక్టర్ బి.ఆర్.సురేష్ బాబు ను ప్రభుత్వం నియమించింది. కుప్పం ప్రజలకు ఏ కష్టం వచ్చినా తలలో నాలుకలా మెలిగే స్థానిక వైద్యులు డాక్టర్ బి.ఆర్ సురేష్ బాబును ప్రభుత్వం పిఎంకెఉడా చైర్మన్గా నామినేటెడ్ పదవి ద్వారా గౌరవించింది. గతంలో కాంగ్రెస్ పార్టీలో నియోజకవర్గంలో కీలక నేతగా కొనసాగిన డాక్టర్ సురేష్ బాబు తెలుగు దేశం పార్టీ అధికారంలో రాకమునుపే చంద్రబాబు సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీని విజయతీరం చేర్చడానికి అంకితభావంతో పని చేశారు. ఆయన కష్టాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆయనకు పిఎంకె ఉడా చైర్మన్ పదవిని కట్టబెట్టారు. డాక్టర్ బి.ఆర్ సురేష్ బాబు ప్రస్తుతం తెలుగుదేశం పార్టీలో రాష్ట్ర కార్యదర్శిగా, కుప్పం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ సలహా కమిటీ సభ్యులుగా కూడా కొనసాగుతున్నారు. ఇదిలా కుప్పం నియోజకవర్గ పరిధిలోనే కాకుండా గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో జూనియర్ డాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఉంటూ ఆయన సేవలందించారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గుడిపల్లి మండల ఎంపీపీగా బాధ్యతలు నిర్వహించిన శెట్టిపల్లి గ్రామానికి చెందిన జీఎం రాజును ప్రభుత్వం కుప్పం మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్గా నియమించింది.

కుప్పం మార్కెటింగ్ కమిటీ వైస్ ఛైర్మన్గా ప్రియ శరవణను సభ్యులుగా మునీంద్ర నాయక్, గోపి ఎస్ వళ్ళియప్ప, జి.తులసి బాబు, కళావతి ఉదయ్ కుమార్, చంద్రకళ, సుకన్య, అస్మా ఇర్ఫాన్, అనిత హరినాథ్ రెడ్డి, శ్యామలామణి, భానుమూర్తి, పవన్ కుమార్, వడివేలు, లకు అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

దీంతోపాటు విద్యుత్ రంగ సంస్థలలో రాష్ట్ర స్థాయిలో పేరుగాంచిన కుప్పం రెస్కోకు ఛైర్మన్ గా కుప్పం మండలం కమతమూరు గ్రామానికి చెందిన మాజీ వైఎస్ సర్పంచ్ తెలుగుదేశం పార్టీ కుప్పం టౌన్ క్లస్టర్ ఇంచార్జ్ వీజీ ప్రతాప్ కుమార్ ను నియమించింది.రెస్కో వైస్ ఛైర్మన్ గా జి. విశ్వనాథ్ నియమించింది.రెస్కో సభ్యులుగా 13 మందికి అవకాశం కల్పించింది. అందులో ఆర్ముగం, పి.శివ, కుప్పం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ ఎన్.ఎస్ తులసి నాథ్, సి మురళి, హరోహరన్, జిఎస్ అనసూయ, బసవరాజు, ఆర్ శరణ్, ముని వెంకటప్ప, ఎం బాలగంగాధర్, అమీర్ భాష, ఎన్ విజయ్ కుమార్, పి సతీష్ లకు చోటు కల్పించారు. అంతేకాకుండా కుప్పం ఏరియా హాస్పటల్ వైస్ ఛైర్మన్గా కుప్ప మున్సిపాలిటీ పరిధిలోని అనిమిగానిపల్లి కి చెందిన మాజీ సర్పంచ్ త్రిలోక్ సతీమణి భారతీ త్రిలోక్ ను ప్రభుత్వం నియమించింది.కుప్పం ఏరియా హాస్పటల్ సభ్యులుగా ఐదు గురికి అవకాశం కల్పించింది ఇందులో ఎంరేఖ, విజయ్ కుమార్ రెడ్డి, డాక్టర్ ప్రశాంత్, యు.జి కాశీనాథ్, మంజునాథ్ గౌడ్ లకు అవకాశం కల్పించింది.

## నేటి నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం



**రాప్తాడు - సూర్య వాస్తవం, ఆగస్టు 14:** సూపర్-6 హామీలు అమలులో భాగంగా స్త్రీశక్తి పథకం పేరుతో నేటి నుంచి మహి ళలకు ఉచిత బస్సు ప్రయాణంను ప్రారంభిస్తున్నామని ఎమ్మెల్యే పరిటాల సునీత తెలియజేశారు. గురువారం ఆర్టీసీ అధికారులతో వెంకటాపురం నివాసంలో సమావేశమయ్యారు. స్త్రీ శక్తి పథకం అమలు చేస్తున్న శుభ సంధర్భంగా ఈ శుభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరుకావాలని ఏపీఎస్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం నసనకోట సర్పంచ్ గంగమ్మ మాట్లాడుతూ గతంలో మాదాపురం గ్రామానికి ప్రతిరోజు ఉదయం సాయంత్రం నడుస్తున్న ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని ప్రజల సౌకర్యార్థం అనంతపురం ధర్మవరం ఆర్టీసీ డిపోల నుంచి పునరుద్ధరించాలని ఏపీఎస్ఆర్టీసీ రీజినల్ మేనేజర్కు వినతి పత్రం అందజేశారు.

## నష్టపోయిన చేనేతలను ఆదుకోవాలి

- ఇన్ఛార్జి శ్రీరామ్



**రాప్తాడు - సూర్య వాస్తవం, ఆగస్టు 14:** ధర్మవరం ప్రాంతంలో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నష్టపోయిన చేనేతలను ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ కు నియోజకవర్గ టీడీపీ ఇన్ఛార్జి పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ సమస్యల మీద పుట్టపర్తిలోని కలెక్టరేట్లో కలెక్టర్ టి.ఎస్.చేతన్ ను కలిశారు. ముఖ్యంగా చేనేతలకు వర్షాల వలన జరుగుతున్న నష్టం గురించి కలెక్టర్కు వివరించారు. చేనేతల కుటుంబాల పరిస్థితిని ఫోటోలుతో సహా వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలో గత 7 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పలు కాలనీలలోకి నీరు చేరిందన్నారు.ముఖ్యంగా చేనేత కుటుంబాల ఇళ్లలోని మగ్గాల్లోకి వర్షపునీరు చేరి చీరల తయారీకి వాడే వార్పు సప్పూరి జరీ పూర్తిగా దెబ్బతిందన్నారు.ఇందులో ఏ ఒక్కటి కూడా ఉపయోగ పడవని తెలిపారు. ఇందిరమ్మ కాలనీ సత్యసాయి నగర్ లో ఈ పరిస్థితి ఎక్కువగా ఉందన్నారు. చీర తయారీకి వినియోగించే ముడిసరుకులతో పాటు నిత్యావసర సరుకులు కూడా పూర్తిగా నీట మునిగడం వలన కనీసం వండుకోవడానికి కూడా ఇబ్బంది పడుతున్నారని తెలియజేశారు.చేనేత కుటుంబాలు దీనస్థితి పరిస్థితి గుర్తించి ప్రభుత్వం వర్షాకాల భృతితో పాటు నిత్యావసర సరుకులు అందించాలని కోరారు. ప్రభుత్వం సహాయక చర్యలు చేపట్టి నేతన్నలను ఆదుకోవాలన్నారు.

## ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు చెల్లించండి



**రాప్తాడు - సూర్య వాస్తవం, ఆగస్టు 14:** గత వైసీపీ ప్రభుత్వంలో కక్షపూరితంగా ఆపిన ఉపాధి హామీ బిల్లులు త్వరగా వచ్చేలా చూడాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో పంచాయతీరాజ్ ఎస్.ఈ డ్వామా పీడీ రాప్తాడు నియోజకవర్గ అధికారులు ఎంపీడీఓలు ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రధానంగా ప్రస్తుతం జరుగుతున్న ఉపాధి హామీ పనుల పురోగతి 2014-19 మధ్య కాలంలో జరిగిన ఉపాధి హామీ పనులకు సంబంధించిన బిల్లులు పెండింగ్లో ఉండటం పై చర్చించారు.కొన్ని నియోజకవర్గాల్లో ఇప్పటికే పెండింగ్ బిల్లులు మంజూరు అవుతున్నాయని ప్రస్తావించారు.గత వైసీపీ ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న బిల్లులు సుమారు రూ.5 కోట్ల వరకు ఉంటాయన్నారు.వీటిలో రూ.97లక్షల వరకు జనవరి నెలలో చెల్లింపులు చేశామన్నారు.ప్రస్తుతం రూ.4.03కోట్లు బిల్లుల చెల్లింపులకు అనుమతులు వచ్చాయన్నారు. ఈ నెలఖరులోపు సంబంధిత వ్యక్తుల ఖాతాల్లోకి జమ అవుతాయని అధికారులు వివరించారు. గత వైసీపీ ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరించి బిల్లులు ఆపిందని ఎమ్మెల్యే అన్నారు. దీని వలన పనులు చేసిన వాళ్ళ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ఈ నెలఖరు లోపు మొత్తం చెల్లింపులు చేసేలా చూస్తామన్నారు.ఈ ఏడాదిలో జరిగిన పనులకు కూడా బిల్లులు త్వరగా వచ్చేలా చూడాలని తెలియజేశారు.

## సీపీఐ జిల్లా సమితి సభ్యులుగా ఆర్.రవీంద్ర



**రాప్తాడు - సూర్య వాస్తవం, ఆగస్టు 14:** తాడిత పీడిత ప్రజల విముక్తి కోసం నిరంతరం పోరాటాలు చేస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 25వ జిల్లా మహాసభలు రెండు రోజులు పాటు అనంతపురం నగరంలో జరిగాయని జిల్లా సమితి సభ్యులు ఆర్.రవీంద్ర తెలియజేశారు. మండలంలోని రైతులు కార్మికులు నిరుద్యోగులు మహిళల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాటం చేస్తున్న ఆర్.రవీంద్రను సిపిఐ జిల్లా సమితి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సంధర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ మాజీ జిల్లా కార్యదర్శి జాఫర్ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జునకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.ప్రజా సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం పోరాటం చేస్తానని తెలియజేశారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం




**రాప్తాడు - సూర్య వాస్తవం, ఆగస్టు 14:** గ్రామాలలో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామని టిడిపి కన్వీనర్ కొండప్ప కార్యదర్శి శ్రీనివాసులు తెలియజేశారు. రాప్తాడు మండలంలోని చెర్లోపల్లి గ్రామంలో ప్రజా ఫిర్యాదు పరిష్కారపు వేదికను నిర్వహించారు.ప్రజల నుండి బియ్యం కార్డు పింఛను భూమి సర్వేకు సంబంధించిన అర్జీలను స్వీకరించారు. సంబంధిత ప్రభుత్వ అధికారులతో చర్చించి మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మారూరు సింగల్ విండో అధ్యక్షులు గోపాల్ క్లస్టర్ ఇంచార్జి రాము వడ్లమూడి కేశవ సర్పంచ్ బాబయ్య స్టోర్ డీలర్లు రాము రామానాయుడు దాదులురప్ప మల్లికార్జున ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## విపత్కర పరిస్థితుల్లో మహిళలకు రక్షణ శక్తియాప్

**మదనపల్లె - సూర్య వాస్తవం, ఆగస్టు 14:** విపత్కర పరిస్థితులలో మహిళలకు శక్తియాప్ రక్షణగా ఉంటుందని శక్తియాప్ బృందం తెలిపారు. గురువారం పట్టణంలోని బెసెంట్ దివ్యజ్ఞాన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శక్తియాప్ ప్రయోజనాల గురించి, పనితీరు గూర్చి, వివిధ రకాల నేరమయ ప్రమాదాల నుండి ఎలా రక్షణ పొందాలో అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.పోక్సో చట్టం, సైబర్ నేరాలు, మత్తుపదార్థాలకు సంబంధించిన వివిధ అంశాలను వివరించారు. అనంతరం విద్యార్థుల మొబైల్స్ కు శక్తియాప్ డౌన్లోడ్ చేయించి, దాన్ని వినియోగించుకుని ఎలాంటి రక్షణ పొందవచ్చునో క్షుణ్ణంగా వివరించి చెప్పారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థినులు ఆపద సమయాల్లో శక్తియాప్ ని సద్వినియోగం చేసుకుని ప్రమాదాల నుండి రక్షణ పొందాలని పిలుపునిచ్చారు. కానిస్టేబుల్ మునికుమార్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు తమ ఫోనులోనే కాకుండా తమ తల్లిదండ్రులు,బంధుమిత్రుల ఫోన్లలో కూడా శక్తియాప్ డౌన్లోడ్ చేయించి దాని ఉపయోగాలు వివరించి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో శక్తిటీం సభ్యులైన హెడ్ కానిస్టేబుల్ రంగస్వామి, కానిస్టేబుల్ మణికంఠ, ఉమెన్ కానిస్టేబుల్స్ శశికళ, వీణాకుమారి, అధ్యాపక సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ యం.రాఘవరెడ్డి, అధ్యాపకులు డాక్టర్ శైలజ, డాక్టర్ డి.శ్రీనివాసులు, డాక్టర్ జి.చిన్నారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.




## శాశ్వత వంతెన నిర్మాణం చేపట్టాలి

- ఇన్ఛార్జి శ్రీరామ్

**రాప్తాడు - సూర్య వాస్తవం, ఆగస్టు 14:** ముదిగుబ్బ తలుపుల మండలాల పరిధిలోని మద్దిలేరు వంతెన ఐదేళ్ల క్రితం పూర్తిగా దెబ్బతిన్నప్పటికి శాశ్వత వంతెన నిర్మాణం చేపట్టలేదని నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. గురువారం పుట్టపర్తి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ ను కలిసి నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ మద్దిలేరు వంతెనపై ప్రతి నిత్యం వేలాది మంది ప్రయాణిస్తున్నారు. నల్లమాడ నుంచి పులివెందుల తలుపుల వైపు అలాగే కదిరి నుంచి మల్లేపల్లి ఆర్టీసీ బస్సు సర్వీస్ ఈ మార్గంలోనే నడుస్తున్నాయని వివరించారు.లో-లెవెల్ వంతెన కావడంతో వర్షాకాలంలో మద్దిలేరు వాగు ప్రవహిస్తే రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయి. వర్షం కారణంగా ముదిగుబ్బ తలుపుల మండలాల 25 గ్రామాల ప్రజలు మరో 10 కిలోమీటర్లు చుట్టేసుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు. 2021లో నివార్ తుఫాన్ సమ యంలో అధిక వర్షాలతో వంతెన పూర్తిగా కొట్టుకుపోయిందన్నారు. ఇప్పటివరకు తాత్కాలికంగా మట్టి రాళ్లు సిమెంట్ పైపులతో మరమ్మతులు చేసినా ప్రతిసారి వరదలతో మళ్లీ మళ్లీ దెబ్బతింటూనే ఉందని జిల్లా కలెక్టర్ కు వివరించారు.ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు మద్దిలేరు వాగు మళ్లీ ప్రవహిస్తే వంతెన కొట్టుకుపోయే ప్రమాదం ఉందన్నారు.అందుకే ఆ వంతెనను తాత్కాలికంగా మట్టి రాళ్ల తో మరమత్తులు చేయాలన్నారు. వర్షాలు తగ్గిన తర్వాత శాశ్వత పరిష్కారానికి నిధులు మంజూరు చేసి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. శ్రీరామ్ చెప్పిన అంశాల మీద కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. వెంటనే సంబంధిత అధికారుల ద్వారా నివేదికలు తెప్పించుకుంటానన్నారు.



## ఉప ఎన్నికల్లో
# టీడీపీ అభ్యర్థుల విజయంపై హర్షం



**శాంతిపురం– సూర్య వాస్తవం, ఆగస్టు 14:** రాష్ట్రంలో జరిగిన ఉప ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించడం పట్ల మాజీ శాసనమండలి సభ్యులు, మాజీ టీటీడీ బోర్డు మెంబర్ ,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గౌని వారి శ్రీనివాసులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం సాయంత్రం ఆయన విలేక రులతో మాట్లాడారు. వైయస్సార్ కడప జిల్లాలోని పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి లతా రెడ్డి విజయం సాధించారన్నారు. అలాగే ఒంటిమిట్ట జెడ్పిటిసిగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డి విజయం సాధించారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా కొనసాగుతున్న ప్రభుత్వ తీరుకు నిదర్శనంగా ఈ ఉప ఎన్నికల తీర్పును అభివర్ణించారు. ఇంత కాలానికి ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకున్నారని కొనియాడారు.

# డీఎస్పీ శ్రీనివాసరావుకు విశిష్ట సేవా పతకం
### - డీఎస్పీని అభినందించిన జిల్లా ఎస్పి



**అనంతపురం క్రైం – సూర్య వాస్తవం, ఆగస్టు 14:** శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ అధికారులు, సిబ్బంది చేస్తున్న అంకితబావంతో కూడిన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం అందించే ప్రతిష్టాత్మక విశిష్ట సేవా పతకాన్ని అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావుకు ప్రకటించారు. ఈ సందర్బంగా జిల్లా ఎస్.పి, పి.జగదీష్ డీఎస్పీని ప్రత్యేకంగా అభినందించారు. వల్లూరి శ్రీనివాసరావు1989 వ సంవత్సరంలో పోలీస్ శాఖలో ఎస్సైగా ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించారు. 2004లో సి.ఐ గా... 2014 లో డీఎస్పీగా పదోన్నతి పొందారు. ఆతర్వాత నూజివీడు, కందకూరు, చీరాల, విజయవాడ ఈస్ట్ ప్రాంతాలలో పని చేశారు. తాజాగా అనంతపురం డీఎస్పీగా విధులు నిర్వర్తించి ఉన్నతాధికారుల ప్రశంశలు పొందారు.అంకిత భావంతో విధులు నిర్వర్తించినందుకు తన సర్వీస్ లో చాలా రివార్డులను ఉన్నతాధికారుల నుండి అందుకున్నారు. ఏపి సేవా పతకం, ఏపి ఉత్తమ సేవా పతకం, ఏపి మహోన్నత సేవా పతకం, అతి ఉత్కృష్ట సేవా పతకాలు ఇదివరకే అందుకున్న డీఎస్పీ తాజాగా ఈ పతకానికి ఎంపిక కావడం విశేషం....

# పులివెందుల ఒంటిమిట్ట గెలుపు ప్రజలు ఇచ్చిన బహుమతి
### - తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా,



**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం, ఆగస్టు 14:** పులివెందుల ప్రజలకు ఈ ఎన్నిక స్వాతంత్రాన్ని ఇచ్చిందని గత 30 ఏళ్లలో వైయస్ కుటుంబ పాలనలో నలిగిపోయిన పులివెందుల ప్రజలు సంకెళ్లు తెంచుకొని ప్రజా స్వామ్యానికి నాంది పలికారని గాజుల ఖాదర్ భాషా పేర్కొన్నారు. గురువారం నాడు పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో విధ్వంసం సృష్టించడం దారుణాలు చేయడం హత్యలు చేయడం వల్ల ప్రజలు విసిగేత్తి పోయారని సొంత నియోజకవర్గ ప్రజలే జగన్మోహన్ రెడ్డి ని నమ్మేందుకు సిద్ధంగా లేరని దానికి నిదర్శనం పులివెందుల జడ్పిటిసి ఎన్నిక అని తెలిపారు వైసిపి హయాంలో బడుగు బలహీనవర్గాలను దారుణంగా వేధించారని దానికి తగిన విధంగా దేవుడు ఈరోజు గుణపాఠం చెప్పారని తెలిపారు చంద్రబాబు నాయుడుకి విమర్శించే స్థాయి జగన్మోహన్ రెడ్డికి లేదని జగన్మోహన్ రెడ్డికి ప్రజాస్వామ్యం తెలియకపోయినా పులివెందుల ప్రజలకు బాగా తెలుసు అని తెలిపారు కడప జిల్లాలో వైయస్ కుటుంబం 50 ఏళ్ల అరాచకాలు హింసకి తెరపడిందని మంత్రి రాంప్రసాద్ రెడ్డి వైసిపి నాయకులకు ప్రజాస్వామ్యబద్ధంగా తగిన గుణపాఠం చెప్పారని ఒంటిమిట్టలో భారీ మెజార్టీ రావడానికి కారణం ఆయన కృషి కి తగిన ఫలితం అని తెలిపారు పులివెందుల ఒంటిమిట్టలలో ప్రజలు ప్రజాస్వామ్యబద్ధంగా ఓటేశారని వచ్చే ఎన్నికల్లో కూడా పులివెందులలో కుటుంబదే విజయం అని చెప్పారు. సిపిపై ఎంత వ్యతిరేకత ఉన్నదో ఈ ఎన్నికల బట్టి స్పష్టమవుతుందని చెప్పారు పోలీసులపై ఇష్టం వచ్చినట్లు విమర్శించడం సబబు కాదని చెప్పారు. చంద్రబాబు నాయుడు గారు క్రమ శిక్షణతో బాబా అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారంగా ఆయన అడుగుజాడలలో నడుస్తున్నారని చెప్పారు పులివెందుల ఒంటిమిట్టలో టిడిపిని భారీ మెజార్టీతో గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఇర్షాద్ రోఫా షరీఫ్ కొండ బాబ్జాన్ తదితరులు పాల్గొన్నారు.

# వైనాట్ పులివెందుల అన్నాం.. గెలిచి చూపించాం


- పులివెందుల ఎన్నికల్లో గెలుపుపై ఎమ్మెల్యే దగ్గుపాటి
- ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ నాయకులతో కలసి సంబరాలు
- 40ఏళ్ల తర్వాత ఆ ప్రాంతంలో ప్రజాస్వామ్యం కనిపించిందన్న దగ్గుపాటి



**అనంతపురం క్రైం – సూర్య వాస్తవం, ఆగస్టు 14:** వైనాట్ పులివెందుల అని ముందే చెప్పామని.. అది ఈ ఎన్నికల్లో గెలిచి చూపించామని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికల్లో టిడిపి గెలుపుపై నగరంలో పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో జడ్పీ సమీపంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఈ సంబరాలు జరిగాయి. బాణసంచా కాలుస్తూ డబ్బులు వాయిస్తూ టిడిపి శ్రేణులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ 40 ఏళ్ల తర్వాత పులివెందులలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగాయన్నారు. ఇక్కడ ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేస్తే ఫలితాలు ఎలా ఉంటాయో ఈరోజు చూశారన్నారు. 40ఏళ్లుగా జగన్ రెడ్డి కుటుంబం అరాచకాలు చేస్తూ.. ఇక్కడ ఏకపక్షంగా విజయాల సాధిస్తోందన్నారు. దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబు కళ్లెం వేశారన్నారు. శాంతిభద్ర విషయంలో ఆయన ఎక్కడ రాజీపడరన్నారు. పులివెందుల ప్రాంతానికి ఒక్కరోజు ముందే స్వతంత్రం వచ్చినట్టు ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ గెలుపు వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఉన్నారన్నారు. కేవలం ఒక పులివెందుల, ఒంటిమిట్ట మాత్రమే కాకుండా కడప జిల్లాలో ఎక్కడ చూసినా తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడుతుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మణసింహ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు తొండపునాటి రమేష్, నాయి బ్రాహ్మణ డైరెక్టర్ కడియాల కొండన్న, టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుర్రం నాగభూషణం, టిడిపి నాయకులు కృష్ణం రఘు, నాయుడమ్మ, ఓంకార్ రెడ్డి, ముస్తాక్, రామలింగం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా పని చేయండి

- పలు కార్పొరేషన్ల నూతన ఛైర్మన్‌లకు ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన
- ఎమ్మెల్యే దగ్గుపాటితో నలుగురు ఛైర్మన్ల మర్యాదపూర్వక భేటి
- అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే.. కృతజ్ఞతలు తెలిపిన ఛైర్మన్లు



**అనంతపురం క్రైం – సూర్య వాస్తవం, ఆగస్టు 14:** ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా పని చేయాలని పలు కార్పొరేషన్ల నూతన ఛైర్మన్లకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. ప్రభుత్వం మూడు రోజుల క్రితం పలు కార్పొరేషన్లకు నూతన ఛైర్మన్లను ప్రకటించగా.. ఇందులో అనంతపురం జిల్లాకు చెందిన నలుగురికి ఛైర్మన్లుగా అవకాశం వచ్చింది. ఛైర్మన్ లుగా ఎంపికైన మాంసాభివృద్ధి సంస్థ కార్పొరేషన్ ఛైర్మన్ చంద్రదండు ప్రకాష్ నాయుడు, వీరశైవ లింగాయత, లింగ బలిజ కార్పొరేషన్ ఛైర్మన్ తుల్జాపూర్ స్వప్న, విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ ఛైర్మన్ గడిపూటి నారాయణస్వామి, ఆరె కటిక ఫెడరేషన్ ఛైర్మెన్ హరికృష్ణలు ఎమ్మెల్యే దగ్గుపాటితో మర్యాద పూర్వకంగా భేటి అయ్యారు. క్యాంప్ కార్యాలయానికి వచ్చిన ఛైర్మన్లకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా వారంతా ఎమ్మెల్యేను వారు ఘనంగా సత్కరించారు. తమకు పదవులు వచ్చేలా సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతర ఛైర్మన్లను ఎమ్మెల్యే దగ్గుపాటి సన్మానం చేశారు. ఎంతో మంది పోటీ ఉన్నా ప్రభుత్వం మీపై నమ్మకంతో ఈ పదవులు ఇచ్చిందని.. మీరు కూడా కష్టపడి పని చేసి ప్రభుత్వానికి మంచి తీసుకుని రావాలని ఎమ్మెల్యే సూచించారు. మీకు కేటాయించిన కులాలకు, విభాగాలకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.




# ఇచ్చిన మాట తప్పని నాయకుడు చంద్రబాబు నాయుడు

- కదిరిలో అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీ
- ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



**కదిరి – సూర్య వాస్తవం, ఆగస్టు 14:** ఇచ్చిన మాట తప్పకుండా నెరవేర్చే నాయకుడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. గురువారం కదిరి పట్టణంలోని అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు మదనపల్లి రోడ్ లోని పివిఆర్ గ్రాండ్ నుంచి ప్రారంభమైన ర్యాలీ ఎన్టీఆర్ సర్కిల్ వరకు కొనసాగింది ఈ ర్యాలీకి కదిరి నియోజకవర్గంలోని కూటమి నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని పేర్కొన్నారు గత ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి పాలన చెత్తగా చేశారని ధ్వజమెత్తారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్నారు గత ప్రభుత్వం హయాంలో కనుచూపు మేరలో అభివృద్ధి జరగకపోవడంతో జగన్మోహన్ రెడ్డిని ప్రజలు ఛీ కొట్టి ఓటుతో బుద్ధి చెప్పి ఓడించారని విమర్శించారు రైతులకు మేలు చేసే విధంగా కూటమి కూటమి ప్రభుత్వం మేలు చేస్తోందని అన్నారు కూటమి ప్రభుత్వం నిత్యం రైతుల సంక్షేమ కోసం అహర్నిశలు కృషి చేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటిగా అమలు అవుతున్నాయని అన్నారు అదేవిధంగా రైతుల సంక్షేమం



కోసం హంద్రీనీవా సుజల స్రవంతి పథకం ద్వారా వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు. లో జరుగుతున్న అభివృద్ధిని చూసి జగన్మోహన్ రెడ్డి ఓర్చుకోలేక పోతున్నారని ధ్వజమెత్తారు అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం 2000 రాష్ట్ర ప్రభుత్వం 5000 రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేసి ఇచ్చిన హామీని నిలబెట్టుకుందని గుర్తు చేశారు అదేవిధంగా నేటి నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కూడా అందుబాటులోకి తెస్తోందన్నారు.నీ చెత్త పాలనను అసహ్యించుకొని కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు జగన్ మోహన్ రెడ్డి అనంతపురం జిల్లా పర్యటనకు వచ్చాడని కదిరిలో జరుగుతున్న ట్రాక్టర్ల ర్యాలీ చూసి వెన్నులో వణుకు పుట్టి ఉంటుందని అన్నారు.

భారతదేశ రాజకీయ చరిత్రలో పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత కూటమి ప్రభు త్వానికే దక్కుతుందన్నారు.రాష్ట్రంలో సంక్షేమంతో పాటు పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడు తున్న మన్నారు. గత వైసీపీ పాలనను చూసి పారిశ్రామిక వేత్తలు కూడా భయపడి పరిశ్రమలను పక్కకు తరలించి వెళ్లారని అన్నారు. విజయోత్సవ ర్యాలీ కార్యక్రమానికి ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారని డబ్బులు చూసి ఏదో ఆశతో రైతులు రాలేదు జగన్ రెడ్డి అని మంద ిపడ్డారు. చంద్రబాబు పాలన చూసి నరేంద్ర మోడీ, పవన్ కళ్యాణ్ ఆలో చనలకు అనుగుణంగా ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారని గుర్తు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి టిడిపి సీనియర్ మహిళా నాయకురాలు పర్వీన్ భాను రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పివి పవన్ కుమార్ రెడ్డి టిడిపి నాయకులు కేఎస్ బహుద్దీన్ మున్సిపల్ వైస్ ఛైర్మన్ రాజశేఖర్ ఆచారి బాబయ్య నాగూరు శ్రీనివాస్ రెడ్డి రామకృష్ణారెడ్డి కౌన్సిలర్లు ఆల్ఫా ముస్తఫా షాన్వాజ్ కదిరి మండల కన్వీనర్ చెన్నకేశవులు ఉపేందర్ రెడ్డి తుంగ వేణుగోపాల్ రెడ్డి గంగయ్య నాయుడు రాజారెడ్డి రఘునాథరెడ్డి పెద్దిరెడ్డి రాజశేఖర్ బాబు శేషు ఏసీపీ చౌదరి కౌన్సిలర్లు మండలాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుక

# నిర్వహణ ఏర్పాట్లను వేగవంతం చేయండి

### - జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్



**శ్రీ సత్యసాయి బ్యూరో - సూర్య వాస్తవం, ఆగస్టు 14:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ అధికారులను ఆదేశించారు. నేడు నిర్వహించనున్న 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకను పురస్కరించుకుని స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో జరుగుతున్న ఏర్పాట్లను ఎస్పీ రత్న, జేసి అభిషేక్ కుమార్‌లతో కలసి కలెక్టర్ టి.ఎస్.చేతన్ గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా మైదానంలో జరుగుతున్న పనులపై కలెక్టర్ ఆరా తీశారు. వేదిక, డెకరేషన్, పబ్లిక్ అడ్రస్సింగ్ సిస్టమ్, సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రజలకు తెలియజేసే విధంగా వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా శకటాల ప్రదర్శన, స్టాల్స్ ఏర్పాట్లు తదితర అంశాలపై అధికారులకు కలెక్టర్ సూచనలు జారీ చేశారు.నేడు ఉదయం 9 గంటలకు రాష్ట్ర బిసి, సంక్షేమ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత పాల్గొని జాతీయ పతాకావిష్కరణ గావిస్తారని తెలిపారు. ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.ప్రజా ప్రతినిధులు, జిల్లా ప్రజలు, విద్యార్థులు, స్వాతంత్ర్య సమరయోధులు హాజరుకానున్న ఈ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సువర్ణ, డిఇఓ కృష్ణయ్య, ఎస్ఎస్ఏ పీడీ దేవరాజ్, అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులు త్వరగా ప్రారంభించండి

### -ఎమ్మెల్యే సునీత



**రాప్తాడు - సూర్య వాస్తవం, ఆగస్టు 14:** అనంతపురం-తగరకుంట వయా తోపుదుర్తి మార్గంలో రోడ్డు పనులు త్వరగా ప్రారంభించండి. లేదంటే కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రభుత్వ అధికారులకు సూచించారు. గురువారం అనంతపురం నుంచి బి.యాలేరు మార్గంలో తోపుదుర్తి తగగరకుంట వరకు ఉన్న రోడ్డును పరిశీలించారు. అనంతపురం నుంచి తగరకుంట రోడ్డులో బి.యాలేరు గ్రామ సమీపంలో 14.2 కిలోమీటర్లు నుంచి 39 కిలోమీటర్లు వరకు రోడ్డు ఎంత అధ్వాన్నంగా ఉందో అందరికీ తెలుసని అన్నారు. సుమారు 25 కిలోమీటర్లు రోడ్డు నిర్మాణానికి 2021లో ప్రారంభించి 2023లో పూర్తి చేసేవిధంగా పనులు చేపట్టాల్సి ఉంది.కానీ అప్పటి ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డితో పాటు ఆయన సోదరులకు కప్పం కట్టాలంటూ కాంట్రాక్టర్లను బెదిరించడంతో వాళ్ళు పారిపోయారన్నారు. ముడుపులు చెల్లించలేక అప్పటికే ముగ్గురు కాంట్రాక్టర్లు మారారు. కానీ పనులు మాత్రం పూర్తి కాలేదన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పనులు ప్రారంభించమని ఆర్ అండ్ బి ఎస్.ఈ కి చెప్పినా ఇంకా పనులు ప్రారంభించకపోవడంపై ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు.ఇప్పటికే ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిసినా కూడా టిడిపి ప్రభుత్వ హయాంలో ఇంత నిర్లక్ష్యం వహించడం ఎమ్మెల్యేగా నేను సహించలేక పోతున్నానని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనెల 20వ తేదిలోగా పనులు ప్రారంభించాలి.గడువు కంటే ముందే పనులు పూర్తి చేయాలన్నారు.అలా చేయని పక్షంలో కాంట్రాక్టర్లను బ్లాక్ లీస్ట్ లో పెట్టేందుకు భయపడవద్దని ఎమ్మెల్యే సూచించారు. ప్రజల కష్టాలను అవసరాలను పూర్తిస్థాయిలో తీర్చలేక పోయినా కొంతవరకైనా వాళ్ళ సమస్యలను పరిష్కరిం చినప్పుడే మన పదవికి మనకు సమాజంలో విలువ ఉంటుందని తెలియజేశారు.

## అభివృద్ధి చెందుతున్న నగరాల్లో

# సమగ్ర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ కీలకం

### - జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



**అనంతపురం కలెక్టరేట్ - సూర్య వాస్తవం, ఆగస్టు 14 :** అభివృద్ధి చెందుతున్న నగరాల్లో సమగ్ర అభివృద్ధి జరగాలంటే మాస్టర్ ప్లాన్ కీలకమని జిల్లా ఇంచార్జి కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు.గురువారం జాయింట్ కలెక్టర్ క్యాంపు కార్యాలయం నందు అహుడా సెక్రటరీ రామకృష్ణ రెడ్డి తో కలిసి అనంతపురం,హిందూపురం పట్టణాభివృద్ధి సంస్థ పరిధిలో ఉమ్మడి జిల్లాలో వివిధ ప్రాంతాలలో జరుగుతున్న అభివృద్ధి, మాస్టర్ ప్లాన్,లేఔట్లు రిజిస్ట్రేషన్ స్కీమ్ (యల్ ఆర్ ఎస్) సంబం ధించి సంభందిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న నగరాల్లో సమగ్ర అభివృద్ధి జరగాలంటే మాస్టర్ ప్లాన్ కీలకమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మెట్రోపాలిటన్ ప్రాంతాలు మరియు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ రూల్స్, 2018 నిబంధనల ప్రకారం అనంతపురము-హిందూపురము అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (అహుడా) పరిధిలోని కళ్యాణదుర్గం, రాయదుర్గం గుత్తి పురపాలక సంఘం పరిధి యొక్క డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్లను రూపకల్పన చేయబడిదని దీని పై ప్రజా అభిప్రాయాల సేకరణ, పూర్తి అవగాహన కలిగించాలన్నారు. మాస్టర్ ప్లాన్ అనేది పట్టణాభివృద్ధికి దిశా నిర్దేశం కల్పించే ప్రధాన పథకపత్రం. ఇది నివాస, పారిశ్రామిక, వాణిజ్య, మౌలిక, వినోద రంగాలలో అభివృద్ధి పథకాలను రూపొందిస్తూ, నగరానికి దీర్ఘకాలిక వ్యూహాన్ని నిర్దేశిస్తుందని, భూవినియోగం, రవాణా, రహదారి విస్తరణ, మౌలిక సదుపాయాల ప్రణాళిక, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలను కలిగి ఉండి, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నగర రూపకల్పనకు దోహదపడుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మధ్య తరగతి ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని పట్టణాల పరిధిలో ప్రణాళిక బద్ధంగా సరసమైన ధరలకు టైటిల్‌తో కూడిన రెసిడెన్షియల్ ప్లాట్లు అందు బాటులో ఉన్నాయని, అందులో మౌలిక సదుపాయాల కల్పనలో నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు.

ప్రభుత్వం ఇటీవల అనధికార లేఔట్లు, ప్లాట్ల నియంత్రణ పథకం (ఎల్ఆర్ఎస్ -2020) స్కీం క్రింద 2025 జూన్ 30 కంటే ముందు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు మీ అనధికార లేఔట్లు, ప్లాట్లను 90 దిన ములలో తప్పక ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోని క్రమ బద్దేకరణ చేసుకోవాలన్నారు. స్థల యజమానులకు ఉపశ మనంగా ఓపెన్ స్పేస్ చార్జీలపై 50శాతం సడలింపు వర్తించును, ఈ నియమాల ప్రకటన తేదీ నుండి 45 రోజుల్లో చెల్లిస్తే పెనాల్టీ చార్జీలపై 10శాతం రాయితీ, 90 రోజుల్లో చెల్లిస్తే 5% రాయితీ వర్తింస్తోందని తెలిపారు.ఈ సమావేశంలో ప్లానింగ్ అధికారి ఇషాక్, ఇంజనీరింగ్ విభాగం అధికారులు దుష్యంత్,హరీష్, రేవంత్ ప్రసాద్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన చేనేతలను ఆదుకోవాలి: ఇన్‌ఛార్జి శ్రీరామ్



**రాప్తాడు - సూర్య వాస్తవం, ఆగస్టు 14:** ధర్మవరం ప్రాంతంలో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నష్టపోయిన చేనేతలను ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ కు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ సమస్యల మీద పుట్టపర్తిలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ టి.ఎస్.చేతన్ ను కలిశారు. ముఖ్యంగా చేనేతలకు వర్షాల వలన జరుగుతున్న నష్టం గురించి కలెక్టర్‌కు వివరించారు. చేనేతల కుటుంబాల పరిస్థితిని ఫోటోలుతో సహా వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలో గత 7 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పలు కాలనీలలోకి నీరు చేరిందన్నారు.ముఖ్యంగా చేనేత కుటుంబాల ఇళ్లలోని మగ్గాల్లోకి వర్షపునీరు చేరి చీరల తయారీకి వాడే వార్పు సప్పూరి జరీ పూర్తిగా దెబ్బతిందన్నారు.ఇందులో ఏ ఒక్కటి కూడా ఉపయోగ పడవని తెలిపారు. ఇందిరమ్మ కాలనీ సత్యసాయి నగర్ లో ఈ పరిస్థితి ఎక్కువగా ఉందన్నారు. చీర తయారీకి వినియోగించే ముడిసరుకులతో పాటు నిత్యావసర సరుకులు కూడా పూర్తిగా నీట మునిగడం వలన కనీసం వండుకోవడానికి కూడా ఇబ్బంది పడుతున్నారని తెలియజేశారు.చేనేత కుటుంబాలు దీనస్థితి పరిస్థితి గుర్తించి ప్రభుత్వం వర్షాకాల భృతితో పాటు నిత్యావసర సరుకులు అందించాలని కోరారు. ప్రభుత్వం సహాయక చర్యలు చేపట్టి నేతన్నలను ఆదుకోవాలన్నారు.

## ప్రతి ఒక్కరూ జాతీయభావం పెంపొందించుకోవాలి

### -హర్‌ఘర్ తిరంగా ర్యాలీలో జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



**శ్రీ సత్యసాయి బ్యూరో - సూర్య వాస్తవం, ఆగస్టు 14:** ప్రతి ఒక్కరిలో జాతీయభావం పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పిలుపునిచ్చారు. గురువారం హర్ ఘర్ తిరంగ కార్యక్రమంలో భాగంగ స్థానిక శ్రీసత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నుండి వై జంక్షన్ వరకు నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ జండా ఊపి ప్రారంభించారు.ప్రతి ఒక్కరు త్రివర్ణ పతాకాన్ని చేతబట్టి దేశభక్తిని చాటుతూ ర్యాలీలో పాల్గొన్నారు. వై జంక్షన్ వద్ద మానవ హారంగా ఏర్పడి దేశభక్తి ఉట్టిపడేలా అందరిచేత కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి లో, ప్రతి ఇంటా దేశభక్తి ఉట్టిపడేలా ఔన్నత్యాన్ని చాటి చెప్పాలన్నారు. ప్రతి ఇంటా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో కృష్ణయ్య, జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఫిరోజ్ బేగం, డిఎస్డీఓ ఉదయ్ భాస్కర్, డిపివో సమత, అధికారులు, ఏఎంఎంలు తదితరులు పాల్గొన్నారు.

## వాకిటి శ్రీనివాసులు ప్రథమ వర్ధంతి

### - ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్




**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం, ఆగస్టు 14:** పత్తికొండ పట్నంలోని టీడీపీ కార్యాలయంలో టీడీపీ సీనియర్ నాయకుడు వాకిటి శ్రీనివాసులు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ .హెూసూర్ గ్రామంలో టిడిపి పార్టీకి ఎనలేని కృషిచేసిన వాకిట శ్రీనివాసులు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. హోసూర్ గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ గ్రామంలో టిడిపి పార్టీ బలోపేతానికి కృషి చేశాడని అన్నారు. ఆయన ఎదుగుదలను చూసి ఓర్వలేక హత్య చేశారని అన్నారు. వాకిటి శ్రీనివాసులు లేని లోటు టిడిపి పార్టీకి హెూసూర్ గ్రామానికి తీరని లోటు. వాకిటి శ్రీనివాసులు ఏ లోకంలో ఉన్న ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని అలాగే ఆయన కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండదండలుగా ఉంటామని ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బత్తిన లోకనాథ్ వెంకటపతి శ్రీధర్ రెడ్డి జూటూరు ఈశ్వరప్ప మరియు టిడిపి నాయకులు పాల్గొనడం జరిగింది.

## బాబు, బీజేపీ కూటమికి వ్యతిరేకంగా

# రాష్ట్ర కాంగ్రెస్ ఎందుకు మాట్లాడదు.....?

### - వైసీపీ జిల్లా గ్రీవిన్స్ సెల్ జిల్లా అధ్యక్షులు బాకే హాబీబుల్లా



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, ఆగస్టు 14:** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ మిత్రపక్ష డబుల్ ఇంజన్ సర్కారుపై "ఓట్ చోర్" అంటూ పోరాడుతున్న కాంగ్రెస్ కూటమి పార్టీలు మన రాష్ట్రములో వచ్చే సరికి ఇక్కడ అధికారంలో ఉన్న టీడీపీ బీజేపీ డబుల్ ఇంజన్ కూటమి పార్టీలకు పరోక్ష మద్దతు ఇస్తున్నారా? అనే అనుమానం కలుగుతుందనీ తెలిపారు వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా గ్రీవిన్స్ సెల్ జిల్లా అధ్యక్షులు బాకే హాబీబుల్లా. దేశంలో అక్రమ ఎన్నికల గురించి ఆందోళనలు చెందే కాంగ్రెస్ పార్టీ రాష్టంలో వచ్చే సరికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, వామపక్షాల నేతలు ఇక్కడ ఎన్నికల్లో జరుగుతున్న అన్యాయం గురించి మాట్లాడక పోవడం ఏమిటని ప్రజలు అడుగుతున్నారు. ప్రస్తుత పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పి టీసీ ఉప ఎన్నికల్లో పోలింగ్ బుతుల్లో ఏజెంట్లు లేకుండా ఏక పక్షంగా ఎన్నికలు కూటమి ప్రభుత్వం జరుపుకోవడం అప్రజాస్వామిక అరాచకాల గురించి కాంగ్రెస్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు, వామపక్షాల నాయకులు ఖండించక పోవడం చూస్తుంటే రాష్ట్రంలో కాంగ్రెస్ దాని మిత్రలక్షలు పార్టీలు ఆంద్రప్రదేశ్ రాష్ట్రంలో పరోక్షంగా బాబు బీజేపీ డబుల్ ఇంజన్ సర్కారుకు లోపాయకారి మద్దతు ఉందా అనే అనుమానం ప్రజలకు కలుగుతోంది. ఆంధ్ర ప్రదేశ్ లో ఎన్నికల అవకతవకల పై నామమాత్రంగా నైన మాట్లాడక పోవడం ఏమిటని ప్రజాస్వామ్య, సెక్యూలర్ వాదులు ప్రశ్నిస్తున్నారు రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తున్నారు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పటి వరకు ప్రజా సమస్యలపై కేవలం వై ఎస్ ఆర్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి పోరాటం చెయ్యడం తప్ప ఇతర ప్రతిపక్ష పార్టీలు ఎటువంటి స్పందన లేక పోవడం శోచనీయం అని ఆయన తెలిపారు.

# 16 నెలలుగా నాపై చేయని కుట్రలంటూ లేవు

- ఎక్కడ ఏ వివాదం జరిగినా నా పేరే తీసుకొస్తున్నారు
- ఆ సీనియర్ నాయకుడు వెనక ఉండి అన్ని నడిపిస్తున్నారు
- అనంతపురం నగరంలో వివాదాలపై తీవ్రంగా స్పందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి
- నా పేరు మీద ఒక్క సెంటు భూమి కూడా కొనలేదు
- నాపై విచారణ చేస్తే క్లీన్ చిట్ ఇచ్చినరవుతారు
- ఈ దుష్ప్రచారాలకు తగిన మూల్యం చెల్లించుకుంటారు..
- ఎమ్మెల్యే దగ్గుపాటి హెచ్చరిక



**అనంతపురం - సూర్య వాస్తవం, ఆగస్టు 14:** గత 16 నెలలుగా నాపై చేయని కుట్రలంటూ లేవని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. గత కొన్ని రోజులుగా అనంతపురం నగరంలో వార్తల్లో నిలుస్తున్న భూ వివాదాలకు సంబంధించి ఆయన తీవ్రంగా స్పందించారు. నగరంలో ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగినా నాతోపాటు నా కుటుంబ సభ్యులను లాగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు నా పేరు మీద కానీ.. నా కుటుంబ సభ్యుల పేరు మీద కానీ ఒక్క సెంటు భూమి ఈ 14 నెలల కాలంలో కొనలేదన్నారు. చికెన్ షాపులు, వైన్ షాపులు, భూ కబ్జాలు అంటూ నిత్యం ప్రచారం చేయడమే కానీ..ఎక్కడ ఇందులో నిజం ఉందని.. నిరూపించలేకపోతున్నారన్నారు. అసలు ఈ వివాదాలు వెనక ఎవరున్నారన్నది అందరికీ తెలుసునన్నారు...

**భూ వివాదాల్లో.. నా పేరు అనవసరంగా లాగారు**

అనంతపురం నగరంలోని సాయి నగర్ లో అస్రా ఆసుపత్రి వివాదంపై ఎమ్మెల్యే దగ్గుపాటి స్పందించారు. వాస్తవంగా మైనారిటీ కుటుంబం నాకు పరిచయం కూడా లేదన్నారు. ఈ భూ వివాదం లోకి నాతోపాటు నా బావమరిది పేరు ఎందుకు లాగారో అర్థం కాలేదన్నారు. చివరకు పోలీసులు అరెస్టు చేసిన తర్వాతే ఇందులో ఎవరున్నారన్నది తనకు తెలిసిందన్నారు. చెన్నే కొత్తపల్లి, కుంటిమద్ది ప్రాంతాలకు చెందినవారిని పోలీసులు అరెస్టు చేశారన్నారు. ఇందులో నాకు ఏంటి సంబంధం అని ఆయన నిలదీశారు. కానీ శ్రీనివాస్ చౌదరి అనే వ్యక్తి వారిని బలవంత పెట్టి నాతోపాటు నా బావమరిది పేరు చెప్పించారన్నారు. శ్రీనివాస్ చౌదరి అనే వ్యక్తి ఎవరు అన్నది అందరికీ తెలుసన్నారు. ఆర్యవైశ్యులకు సంబంధించిన భూ వివాదంలో కూడా నా పేరు లాగారన్నారు. వాస్తవంగా అది రాప్తాడు నియోజకవర్గ పరిధిలో ఉందన్నారు. ఇందులో ఒక సీనియర్ జర్నలిస్టు ఆర్యవైశ్య సంఘానికి చెందిన శబరిని రెచ్చగొడుతూ నా మీద స్పందించాలంటూ కుట్రలు పన్నినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఆధారాలు కూడా నా వద్ద ఉన్నాయన్నారు.

అలాగే బుడబుక్కల వారి స్థలం వివాదం సంబంధించి కూడా తనకు ఎలాంటి సంబంధం లేదని.. ఇందులో అమర్నాథ్ చౌదరి అనే వ్యక్తికి సంబంధించిందిగా వచ్చిందన్నారు. ఇలా ఎక్కడా తనకు సంబంధం లేకపోయినా నా పేరు లాగుతున్నారని దగ్గుపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. స్నేహ చికెన్ తో పాటు రేషన్ బియ్యం విషయంలో కూడా మా పేరు లాగారన్నారు. ఇందులో ఒక వ్యక్తి తమ బంధువు అని ప్రచారం చేశారని.. అయితే ఆ వ్యక్తిని తాను ఇప్పటివరకు మా ఇంటి మెట్లు కూడా ఎక్కనివ్వలేదని దగ్గుపాటి స్పష్టం చేశారు. స్నేహ చికెన్స్ ఆడియో వెనుక ఎవరున్నారనది నాలుగో పట్టణ పోలీసులే తేల్చారన్నారు. యాడికి, యల్లనూరు వంటి ప్రాంతాల్లో ఎవరికి బంధం ఉందో తెలుసన్నారు. నాకు భూకబ్జాలు కానీ లేదా ఇతర వ్యవహారాలతో ఎందుకు సంబంధం ఉంటుందని ప్రశ్నించారు. దేవుడు దయవల్ల ఆర్థికంగా బాగా ఉన్నానని.. పరిశ్రమలు కూడా నడుపుకుంటున్నానన్నారు. తన వద్ద 2000 మంది పనిచేస్తున్నారన్నారు. మొదటి నుంచి విలువలతో బ్రతుకుతున్నానని.. కానీ ఇప్పుడు ఇలాంటి ఆరోపణలు చేయడం బాధాకరమన్నారు. చివరకు నా ఇంట్లో ఉండే బావమరిది అశోక్ ను కూడా ఈ వివాదాల్లోకి లాగారన్నారు. ఏ సంబంధం లేకపోయినా అశోక్ పేరు బయటికి తీస్తున్నారన్నారు. చివరకు డ్రంక్ అండ్ డ్రైవ్ లో కూడా నా బంధువులు వసూలు చేస్తున్నారంటూ ప్రచారం చేస్తున్నారంటే వారు ఎంత నీచ స్థాయికి దిగజారారో అర్థమవుతుందన్నారు. వాస్తవ పరిస్థితి ఇలా ఉంటే సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ లాంటి వారితో కూడా నాపై ఆరోపణలు చేయించారన్నారు. రామకృష్ణ అంటే నాకు చాలా గౌరవమని... మంచి పరిచయాలు కూడా ఉన్నాయన్నారు. అయితే వాస్తవాలు తెలుసుకోకుండా ఎవరో కొందరు చెప్పిన మాటలు విని ఇలా వ్యక్తిగతంగా విమర్శలు చేయడం సరికాదన్నారు. మీ పార్టీ వారిచేత కూడా విచారణ చేయించుకుని నేను తప్పు చేసి ఉంటే ప్రశ్నించవచ్చని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు...

**ఆ సీనియర్ నాయకునిలా... నేను కుట్రలు చేయలేను**

ఇటీవల ఓ సీనియర్ నాయకుడు అనంతపురం నగరంలో జరుగుతున్న భూ వివాదాలకు సంబంధించి విచారణ చేయించి ఆధారాలతో ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఫిర్యాదు చేస్తానని చెప్పారని.. దీనిని నేను స్వాగతిస్తున్నానని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. వారు వాస్తవంగా విచారణ చేస్తే అసలు విషయాలు బయటకి వస్తాయన్నారు. నాకు కూడా క్లీన్ చిట్ ఇచ్చిన వారవుతారని ఎమ్మెల్యే అన్నారు. ఆ సీనియర్ నాయకుడిలా నేను చైర్మన్ గా ఉన్నప్పుడు సొసైటీల పేరుతో అక్రమాలు, 08 భూముల రిజిస్ట్రేషన్ లు చేయించుకోలేదన్నారు. ఆయనలాగా గొడవలు పెట్టి తాళిబొట్లు తెంచలేదని, నాయకుల మధ్య వివాదాల సృష్టించడం నాకు రాదన్నారు నాలుగు యూట్యూబ్ చానల్స్ ను పెట్టుకుని నిత్యం తనపై దుష్ప్రచారం చేస్తూనే ఉన్నారన్నారు గతంలో రహంతుల్లా ఎలా చనిపోయారో అందరికీ తెలుసునని, అలాగే మహాలక్ష్మి శ్రీనివాసులుని ఎవరు ఓడించారో కూడా ప్రజలందరికీ తెలుసునన్నారు. సదరు నేత బీఫాంలు ఎలా తెచ్చు కుంటారో కూడా రాజకీయ వర్గాల్లో అందరికీ సుపరిచితమేనన్నారు. చివరకు నా పుట్టినరోజుకి ఫ్లెక్సీలు కట్టినా.. ఓర్వలేక స్టోర్ డీలర్లతో డబ్బులు వసూలు చేయిస్తున్నారని సాక్షి పత్రికలో రాయించారన్నారు. ఇలాంటి తెలివితేటలని ఆ నాయకునికే ఉన్నాయన్నారు. నేను ఎక్కడో ఆస్ట్రేలియాలో ఉన్నా కూడా నాపై కుట్రలు జరుగుతూనే ఉంటాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ఒకింత ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎక్కడ అనంతపురంలో బలంగా నిలబడిపోతానోనన్న ఆందోళన వారిలో స్పష్టంగా కనిపి స్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ దయవల్ల నాకు ఎమ్మెల్యే టికెట్ వచ్చిందని.. ప్రజలు కూడా ఆశీర్వదించి గెలిపించారన్నారు. తాను రాప్తాడు నియోజకవర్గం నుంచి వచ్చానని, అయితే ఇక్కడ మరొక వ్యక్తి పోటీ చేయకూడదా అంటూ సీనియర్ నాయకుడిని ప్రశ్నించారు. వారి రాజకీయ స్వలాభం కోసం నాపై దుష్ప్రచారాలు చేస్తుంటే మా పార్టీ నాయకులు జిల్లా అధ్యక్షుడికి ఫిర్యాదు చేశారన్నారు. పార్టీలో ఎవరైనా క్రమశిక్షణ దాటితే కచ్చితంగా సీనియర్, జూనియర్ అంటూ ఏమీ ఉండవని.. వారిపై చర్యలు తీసుకుంటారన్నారు. ఇలాంటి వివాదాల్లోకి లాగుతారని చివరకు నా సొంత తమ్ములను కూడా అనంతపురం వైపు రానివ్వలేదన్నారు. వారు ఎన్నికల వరకు మాత్రమే నాకోసం పని చేశారని.. ఆ తర్వాత వారు ఎలా ఉంటారో కూడా ఇక్కడ ప్రజలెవరికీ తెలీయదన్నారు. కానీ ప్రతిసారి నాతోపాటు నా కుటుంబ సభ్యులపై ఇలా ఆరోపణలు చేయడం సరైనది కాదన్నారు. ఇకనుంచి అయినా ఇలాంటివి మానుకోకపోతే చట్టపరంగా ముందుకు వెళ్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. అలాగే ఇలాంటి కుట్రలు చేస్తున్న వారు తగిన మూల్యం చెల్లించుకుంటారన్నారు .

## వైఎస్ జగన్మోహన్ రెడ్డి
# బీజేపీ పట్ల ద్వంద్వ వైఖరి విడనాడాలి

**- శ్రీ సత్య సాయి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఇనాయతుల్లా డిమాండ్**



**హిందూపురం - సూర్య వాస్తవం, ఆగస్టు 14:** భారతదేశ రాజ్యాంగ పరిరక్షకుడు మాన్య శ్రీ రాహుల్ గాంధీ, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్యం ఠాగూర్ కి మోదీ దత్త పుత్రుడు జగన్మోహన్ రెడ్డి క్షమాపణ చెప్పాలని శ్రీ సత్య సాయి జిల్లా డిసిసి అధ్యక్షులు యం .యచ్ ఇనాయతులా డిమాండ్ చేశారు. గురువారం ఆయనతో పాటుమాజీ కౌన్సిలర్ రఫూఫ్తో కలిసి ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఓట్లు లెక్కింపు ఫలితాల్లో నీ సత్తా ఏమిటో ప్రజలకు తెలిసి పోయింది.నీ సొంత ఇలాఖాలో పులివెందుల జెడ్పీ ఎన్నికల్లో మీ పార్టీ అభ్యర్థికి 683 ఓట్లు తెచ్చుకొన్నావంటే వైసిపికి వున్న అర్హత అర్థమవుతుంది. మీకు రాజకీయ జీవితాన్నిచ్చిన కాంగ్రెస్ పార్టీని, అధినేతను విమర్శించడం మీ దిగజారుడు రాజకీయానికి నిదర్శనం. భారతదేశంలో రాజ్యాంగ వ్యవస్థలు, ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉంటే వాటికీ అండగా, ప్రజలపక్షణా అలుపెరుగనిపోరాటం చేస్తుంటే మీరు సమర్తించకపోగ విమర్శలు చేయడం బీజేపీ పట్ల మీ ద్వంద్వవైఖరి ప్రజలందరూ గమనిస్తున్నారు .దేశ వ్యాప్తంగా ప్రజల సమస్యలపై ఓట్ల దొంగలపై చేస్తున్న ప్రజాపోరాటయాత్రలో దేశ ప్రజల మద్దతు, జనాకర్షణ రోజు రోజుకి రాహుల్ గాంధీ ఎదుగుదల చూసి బీజేపీ ఈరోజు అంతర్మదణంలో పడగానే అండగా వారికోసం మాట్లాడుతున్నావు అంటే దాని అర్థం ఇలానే అర్థమవుతుంది. దేశావ్యాప్తంగా బీజేపీ కులతత్వంతో మత తత్త్వంతో విధ్వంసంతో విష రాజకీయాలు చేస్తావుంటే ఏనాడూ నోరుమెదపని మీరు ఈరోజు మీ స్వలాభం కోసం, కేసులకోసం మోదీ మెప్పుకోసం రాహుల్ గాంధీ ని విమర్శించడం దిగజారుడు రాజకీయం కాదా అని ఇనాయతుల్లా ప్రశ్నించారు. ఇప్పటికైన మేల్కొని బీజేపి చేసిన ఓట్ చోరిపై పెదవి విరిచాలని మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి హితబోధ చేశారు.ఇక మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి రాహుల్ గాంధీని విమర్శించడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ లేవనెత్తిన ఓట్ల చోరిని ప్రశ్నించే అర్హత నీకు లేదన్నారు.

అతిపెద్ద జాతీయ కాంగ్రెస్ పార్టీ కిరణ్ కుమార్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసిన సహాయం మరవకూడదని హితబోధ చేశారు. కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీపై సేటర్లు వేసే అర్హత నీకు లేదని ఇనాయతుల్లా అన్నారు. జాతీయ కాంగ్రెస్ పార్టీలో వున్న నాయకులందరూ ఐకమత్యంతో ప్రజలకు సేవలం దిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం కూడా కష్టపడిన నేతలకు పదవులిస్తూ ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. అతి తొందరలోనే నిజాలు నిగ్గు తేల్చేందుకు రాహుల్ గాంధీ కృతనిశ్చంతో ఉన్నారని గుర్తు చేశారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించేందుకు సర్వం సిద్ధం

**ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ**



**అనంతపురం కలెక్టరేట్ - సూర్య వాస్తవం, ఆగస్టు 14 :** రేపటి రోజున ఉదయం నిర్వహించే స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పండుగలానిర్వహిస్తున్నామని, ఇందుకోసం జిల్లా ఉన్నతాధికారులపర్యవేక్షణలో సర్వం సిద్ధం చేసామని - ఇన్చార్జ్ జిల్లా కలెక్టర్ శివ్ నారాయన్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం అనంతపురం నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే 79 వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ సహార్, అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు తో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ... స్వాతంత్రదినోత్సవవేడుకలకు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించడం జరిగిందన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా రాష్ట్ర ఆర్థిక-ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ద్వారా జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహి ంచడం, పరేడ్ కమాండ్ చే రాష్ట్రీయ సెల్యూట్ సమర్పణ, పరేడ్ సందర్శన, మార్చ్ ఫాస్ట్, శకటాల ప్రదర్శన, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, తదితర అన్ని కార్యక్రమాలను సజావుగా నిర్వహించేలా ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. పెరేడ్ గ్రౌండ్ లో సిటింగ్ ఏర్పాట్లు, స్టాల్స్, శకటాల ఏర్పాట్లు చేయడం జరిగిందని, గ్యాలరీల వద్ద సిబ్బందిని నియమించి ఎలాంటి లోటుపాట్లు లేకుండా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.పెరేడ్ గ్రౌండ్ లో పనులన్నీ పూర్తి చేయడం జరిగిందని, ట్రాఫిక్ అంతరాయం లేకుండా దారి మళ్లించాలని తెలిపారు. వేడుకలు సభికులకు బాగా కనిపించేలా ఎల్ఈడీ స్క్రీన్ లను ఏర్పాటు పూర్తి చేయడం జరుగుతోందన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు వచ్చే విద్యార్థిని విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కార్యక్రమానికి హాజరైన వారికి స్నాక్స్, తాగునీరు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, వేడుకలు విజయవంతం చేసేందుకు అధికారులు అంతా సమన్వయం పనిచేస్తున్నారని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకృష్ణారెడ్డి, ఆర్డీఓ కేశవ నాయుడు, డిప్యూటీ కలెక్టర్లు మల్లికార్జునుడు, రామ్మోహన్, మల్లికార్జున, డి ఐ పి ఆర్ ఓ బాల కొండయ్య, హౌసింగ్ పిడిశైలజ, మెప్మా పీడీ విశ్వ జ్యోతి, తహసీల్దార్లు హరికుమార్, మోహన్ రావు, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.




# ప్రాణాలైనా అర్పిస్తాం ఆర్డీటీ కాపాడుకుంటాం

**గుత్తి -సూర్య వాస్తవం, ఆగస్టు 14:** గుత్తి పట్టణం ఆర్ఎంబి బంగ్లా నుండి గాంధీ చౌక్ మీదుగా ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీ చేసి డిప్యూటీ ఎంఆర్ ఓ సూర్యనారాయణకి మేమ రాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలం లోని అన్ని గ్రామాల ఆర్డిటి సి.బి.టి పాల్గొనారు కేంద్ర ప్రభు త్వం ఆర్టీటీ (రూరల్ డెవల ప్మెంట్ ట్రస్ట్)కి మూడు సంవత్సరాల క్రితం ఎపి.సి. ఆర్.ఏ.(ఎఫ్ సి ఆర్ ఎ)ను రద్దు చేసింది.ఆర్జీటీ బ్యాంకు అకౌంట్స్ సీజ్ చేసింది.విదేశీ నిధులతో ఆర్డీటీ 55 సంవ త్సరాలుగా ఉమ్మడీ అంత పురము జిల్లాలో 63 మండ లాలులో గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు అనేక సేవలు అందిస్తున్న ఏకైక సంస్థ.పేద ప్రజలకు 87,000 ఇండ్ల ని ర్మాణం చేసింది.55,000 బా త్ రూమ్ లు,టాయిలెట్‌లు నిర్మాణం చేసింది.5,135 చెక్ డామ్స్ నిర్మాణం చేసింది. కళ్యాణదుర్గం, కణేకల్లు, బర్తలపల్లి హాస్పిటల్స్ నిర్మాణం చేసి ప్రతి ఏడాది 6,50,000 మందికి ఉచితంగా వై ద్యం అందిస్తున్నది.60,000కి సర్జరీలు చేస్తోం ది.3, 500 గ్రామాలు,3,000 మం ది ఉద్యోగులు తో 4, 50,00 0 కుటుంబాలకు సేవలు అం దిస్తున్నది.కోటి తొమ్మిది లక్ష ల పండ్ల మొక్కలు విజపిణీ చేసింది. 1,10,000 ఎకరాలులో డ్రిప్ ఇ రిగేషన్,స్ప్రిం క్లర్ పరి కరాలు రైతులకు ఉ చితంగా పంపిణీ చేసింది. 3 7,000 రైతులకు సహాయం చేసింది.43,000 సైకిల్స్ బా లికలకు ఉచితంగా పంపిణీ చేసింది.విక లాంగులకు 1,8 00 మంది కి మూడు పాఠ శాలలు నిర్మించి వారికి వి ద్యా,వైద్యం, వసతి సౌకర్యా లు కల్పించారు.వేలాది మం ది వి కలాంగులకు ఉపాధి క ల్పన,వివి ధ రంగాల్లో స్థిరప డే అవకాశాలు కల్పించింది. వేలాది పేద కుటుంబాలకు మేకలు,గొర్రెలు,ఆవులు,గేదె లు పంపిణీ చేసారు.ఆర్టీటీ ద్వారా పేద పిల్లలకు ఉచి తంగా ఇంటర్ విద్య,వైద్య విద్య, ఇంజనీ రింగ్ విద్య ఐ.ఐ.టి విద్య పీజుల ను కార్పొరేట్ కాలేజ్లకు చెల్లించు చున్నది.ఆర్టిటీ సెట్ ద్వారా ఉచి త విద్య పొంది వేల మంది విద్యా ర్థులు వివిధ రంగాల్లో ఉద్యోగాలు పొందా రు.యువతి విదేశ భాషలు నేర్చుకోవడం కోసం రెండు కాలేజ్ లు నిర్మించి ఉచిత ముగా జ ర్మనీ,ఫ్రెంచ్,ఇం గ్లీష్,స్పయిన్ భాషలు నేర్పు తోంది.ఆర్థిటి సెట్ ద్వా రా ఉచిత విద్య పొంది వేల మం ది విద్యార్థులు వివిధ రంగాల్లో ఉ ద్యో క్రీడా విలేజ్ నిర్మించి అనేక మంది విద్యా ర్థులుకు వివిధ క్రీడలలో శిక్ష ణ ఇచ్చివారిని క్రీడా స్ఫూర్తికి అనుగుణంగా తీర్చిదిద్దారు. గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లోప్రా థమిక, ప్రాథమి కోన్నత పాఠ శాల లు,ఇంటర్ కళాశాల లు,డిగ్రీ కళాశాలలు,పాలి టెక్నిక్ కాలేజీలు, ఐ.టి.ఐ. కాలేజీలు, ఎస్.కె.యూని వర్సిటీ,మెడికల్ కాలేజీ,ఎ స్సీ,ఎ స్టీ,బిసి, మైనారిటీ గురుకులంలు వివిధ సాంఘిక సంక్షేమి హాస్టళ్ల లలో తరగ తి గదులు నిర్మించి వాటిలో మౌలిక సదుపాయాలు క ల్పించడం జరిగింది.గ్రామీణ ప్రాంతాల్లో పొదుపు సంఘా లు ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పేద మహిళలలో జీవన ప్రమా ణాలను ఎంపొందించడం లో ఆర్డీటి పాత్ర కీలకంగా వుంది. ఈ విధంగా అనేక కార్యక్ర మాలు చేపట్టి గ్రామీణ ప్రాం తాల్లో ఉపాధి అవకాశాలు మెరుగు పరచడం లో ఆర్డిటి పాత్ర కీల కంగా ఉంది.కావు న కేంద్ర ప్రభుత్వం అర్టిటి.ఎ ఫ్. సి.ఆర్.ఏ(ఎఫ్.సి.ఆర్.ఎ) ని వెంటనే మంజూరు చేయా లి అని కోరుతున్నాము.ఈ కార్యక్రమానికి మద్దతుగా ఎ పి ఎంఆర్పీఎస్ అనంతపుర ము జిల్లా అధ్యక్షులు అంజ న్ ప్రసాద్ బిఎస్పి నాయకు లు బండల రామాంజినేయు లు ఎంఆర్పీఎస్ నాయకులు ఈరన్న సిపిఐ మండల కా ర్యదర్శి రామదాసు జనసేన నాయకులు మిద్దె ఓబులేసు ఎపి ఎంఆర్పీఎస్ గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్ అడ వి రాముడు శ్రీపురం గద్దల రామాంజి సిపిటిలు తదిత రులు పాల్గొన్నారు.

# బ్యాండ్ బాజా బారాత్‌కు చెక్

**- బ్యాండ్ బాజాలు నిర్వహిస్తే నికాహ్ పక్కా లేనట్టే**
**- రాయచోటిలో ముస్లిమ్ పెళ్లిళ్లలో డ్యాన్సులు, బాజా, భజంత్రీలు, డీజేలు వాడితే నికాహ్ చదివించం**
**- ముస్లిం మత పెద్దల తీర్మానం**



**రాయచోటి - సూర్య వాస్తవం, ఆగస్టు 14:** ముస్లిం వివాహాలలో ముఖ్యంగా సాంప్రదాయ, మతపరమైన కార్యక్రమాలలో బ్యాండ్ మేళాలు సంగీతం, నృత్యం వంటివి ఉండవు. చాలా మంది మౌలానాలు సంగీతం ఉన్న వివాహాలకు అధ్యక్షత వహించడానికి నిరాకరి స్తారు... ఎందుకంటే ఇది ఇస్లామిక్ సూత్రాలకు విరుద్ధంగా భావించబడుతుందనీ అయిన కొంతమంది ముస్లింలు తమ వివాహాలలో బ్యాండ్ బాజా సంగీతం లేదా ఇతర రకాల డీజే లతో పెళ్లి చేస్తుంటారు..కానీ ఇకపై రాయచోటిలో నో బ్యాండ్ బాజా బారాత్ అంటున్నారు ముస్లిమ్స్ మత పెద్దలు.బ్యాండ్ బాజాలు నిర్వహిస్తే నికాహ్ చెయ్యమని తేల్చేశారు.ఇస్లాం మతానికి విరుద్ధమైన బ్యాండ్ బాజాలు, ఆర్కెస్ట్రా, బాణసంచా, ట్రాన్స్ జెండర్స్ లాంటి వ్యక్తులతో డాన్సులు నిర్వహిస్తే అలాంటి పెళ్లిలో నికాహ్ చేయమని రాయచోటి పట్టణ సరా?జీలు, ఉలేమాలు బుధవారం తీర్మానించారు. మత గురువు షర్ఫుద్దీన్ ఆధ్వర్యంలో సరా?జీలు, ఉలేమాలు ,మౌలానా సలీం, ముఫ్తీ హాబీబుర్ రెహ మాన్, మౌలానా షబ్బీర్,మౌలానా అబ్దుల్ వాహిద్, హాఫిజ్ అ మినుల్ల సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయచోటి పట్టణంలో ఇస్లాం మతానికి పూర్తి విరుద్ధంగా ముస్లింలు పెళ్లిళ్లని బ్యాండ్ బాజాలు, బాణసంచా, ఆర్కెస్ట్రా, ట్రాన్స్ జెండర్లతో డాన్సులు నిర్వహించడం వంటి కార్యక్రమాలతో డబ్బు వృధ అవ్వడమే కాకుండా ఇస్లాం మతానికి విరుద్ధమని ఇలాంటి సాంస్కృతి కొనసాగిస్తే పేద ముస్లింల పెళ్లిళ్లు జరగడం కష్టతరం అవుతుందని చాలామంది పేద కుటుంబాలలో పెళ్లిళ్లు జరగక పోవడం వంటి ఘటనలు జరుగుతున్నాయని దీనికి రాయచోటిలో ఇద్దరు అక్క చెల్లెళ్లు ఆత్మహత్య చేసుకోవడమే నిదర్శనం అని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా ఉండటం కోసమే ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని. వ్యభిచారం కంటే పెళ్లి సులభతరం కావాలని మహమ్మద్ ప్రవక్త బోదించారన్నారు. ఇలాంటి సులభతరం అయిన పెళ్లిని ఈరోజు ఇష్టానుసారంగా రకరకాల వంట కాలు చేసి ఆహారాన్ని వృధా చేస్తున్నారన్నారు.ఈ వృద ఖర్చుతో పేద అడా పడుచుల వివాహాలకు ఉపయో గించాలని తెలిపారు. గొప్పతనం కోసం వివాహాలాలలో బ్యాండ్ బాజాలు, ఆర్కెస్ట్రాలు, బాణ సంచాలు, ట్రాన్స్ జెండర్స్‌తో డాన్సులు వంటి ఇస్లాం వ్యతిరేక సాంస్కృతి తీసుకొస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి కార్యమాలు నిర్వహించే పెళ్ళిలో ప్రజలు స్వచ్ఛందంగా నిరకరించాలని తెలిపారు.





# పెళ్ళికి వెళుతుండగా ఆటో బోల్తా

**-ఒకే కుటుంబంలోని ఐదుగురికి తీవ్రగాయాలు..**
**-తల్లీబిడ్డల పరిస్థితి విషమం...**







**మదనపల్లె -సూర్య వాస్తవం,ఆగస్టు 14:** బంధువుల పెళ్లికి వెళుతున్న ఆటో బోల్తా పడి ఒకే కుటుంబంలోని ఐదు గురు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో తల్లి, బిడ్డల పరిస్థితి విషమంగా ఉంది. గురువారం రాత్రి తంబళ్లపల్లి మండలంలో జరిగిన ఘటనపై పోలీసుల కథనం.. మదనపల్లి చంద్ర కాలనీలో కాపురం ఉంటున్న లేట్ రామస్వామి భార్య నాగలక్ష్మి (45), ఆమె కూతురు భార్గవి(25), ఆడబిడ్డ అంజనమ్మ(40), కోడలు కళ్యాణి(30) గురువారం తంబళ్లపల్లె మండలంలోని ఎర్రగుట్టపల్లిలో జరుగుతున్న బంధువుల పెళ్లికి బయలుదేరారు. ఆటో మార్గమధ్యంలోని ముదివేడు దాటగానే, తంబళ్లపల్లి మండలం, తిమ్మయ్యగారి పల్లె వద్ద కుక్క అడ్డు రావడంతో అదుపు తప్పి ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ రామకృష్ణ స్వల్ప గాయాలతో బయటపడగా, నాగలక్ష్మి, భార్గవి, అంజనమ్మ, కళ్యాణీలు తీవ్రంగా గాయపడ్డారు. బాధితులను స్థానికులు మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అత్యవసర విభాగం డాక్టర్లు చికిత్స అనంతరం తల్లి, కుమార్తె నాగలక్ష్మి, భార్గవిలను తిరుపతి రుయాకు రెఫర్ చేశారు. తక్కిన ఇద్దరూ మదనపల్లి జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందు తుండగా, తంబళ్లపల్లె పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సిఐటియు నాయకులు, వ్యాన్ డ్రైవర్లపై పోలీసులు, మున్సిపాలిటీ సిబ్బంది దౌర్జన్యం



**నాయుడుపేట- సూర్య వాస్తవం, ఆగస్టు 14:** తిరుపతి జిల్లా నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ స్థలాలపై హక్కు ఉన్న వారికే గాని పేదవారికి లేదంటూ అభాగ్యులపై ప్రభుత్వ అధికారులు దౌర్జన్యం చేయడం దుర్మార్గమని నాయుడుపేట సిఐటియు నాయకులు శివకవి.ముకుందాఅన్నారు. నాయుడు ఎటలో ఎన్నో స్థలాలను ఎందరో ఉన్నవారు ఆక్రమించుకుని అద్దెలకిచ్చి డబ్బు సంపాదిస్తుంటే వాటి వైపు కన్నెత్తైనా చూడని అధికారులు పేదవారు బతుకు జీవనం కోసం ఏర్పరచుకున్న స్థలాలు ఖాళీ చేయాలంటూ దౌర్జన్యాలకు దిగడం అన్యాయమని మునిసిపల్ స్థలాలతో తప్ప మరో శాఖకు సంబంధించిన స్థలాలపై మాకు ఎలాంటి అధికారం లేదన్న మున్సిపల్ కమిషనర్ ఫజులుల్లా కి ఆర్ అండ్ బి స్థలంలో ఉన్న ఆటో స్టాండ్ పై మాత్రం ప్రత్యేక శ్రద్ధ ఎందుకని నాయుడుపేటలో గురైన ఎన్నో స్థలాలు ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్నాయని అవి మాత్రం కమీషనర్ కు కనిపించడం లేదా అని ముకుంద ప్రశ్నించారు.అంబేద్కర్ భవనం ఎదురుగా ఆర్ ఎం బి స్థలంలో 50 మంది వ్యాన్ డ్రైవర్లు స్థలములో ఆపుకొని బాడుగలకు పోయి జీవనం సాగిస్తున్న డ్రైవర్ల పై పోలీసులు మున్సిపాలిటీ సిబ్బంది గురువారం ఆ స్థలాన్ని ఖాళీ చేయాలంటూ డ్రైవర్లను వారికి అండగా ఉన్న సిఐటియు నాయకులపై అన్యాయపు అరెస్ట్ లకు పాల్పడ్డారు ఈ సంఘటనపై సిఐటియు మండల కార్యదర్శి శివకవి.ముకుంద పై విధంగా స్పందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామని మరిచి ముందుగా వ్యాన్ డ్రైవర్లను యూనియన్ నాయకులను మున్సిపల్ కమిషనర్ చర్చిలకు పిలిచి పక్కన స్థలం ఏర్పాటు చేస్తామని చెప్పకుండా ఉన్నపలంగా కమిషనర్ పోలీస్ సిబ్బందిని మున్సిపాలిటీ సిబ్బంది వచ్చి అరెస్టులు చేపించడం సరైన విధానం కాదని గతంలో బతుకుదెరువు కొరకై గతంలో అన్నా క్యాంటీన్ వద్ద వ్యానులు ఆపుకుంటున్న సందర్భంలో అన్న క్యాంటీన్ కట్టాలి అని గతంలో ఉన్న కమిషనర్ అక్కడ ఖాళీ చేయండి అని మీరు అంబేద్కర్ భవనం ఎదురుగా ఉన్న స్థలంలో బండ్లు ఆపుకోండి ట్రాఫిక్ అంతరాయం ఉండదు అని చెప్పడంతో అక్కడనుండి అంబేద్కర్ భవనం ఎదురుగా పది సంవత్సరముల నుండి ఆ స్థలంలో బండ్లు ఆపుకొని జీవనం సాగిస్తున్న వ్యాన్ డ్రైవర్లను ఉన్నపలంగా ఖాళీ చేయండి ఇక్కడ కోట్లు కట్టాలి అని కమిషనర్ పోలీసులు సిబ్బందితో వచ్చి ఆ డ్రైవర్లు సిఐటియు నాయకులు ఈ స్థలం ఆర్ఎంబి సంబంధించింది ఆర్ఎంపీకి రూట్ టాక్సీ అనేక రకాల టాక్సీలు కడుతున్నాము ఈ స్థలం వ్యాన్లు పెట్టుకొని టాక్సులు కట్టుకుంటూ మా బతుకు జీవనం సాగిస్తున్నామని చెప్పినా వినకుండా సీఐ బాబి మరియు పోలీసులు కమిషనర్ వారి సిబ్బందితో వ్యాను డ్రైవర్ల సిఐటియు నాయకులు అరెస్టులు చేశారు.ఈ కార్యక్రమంలో మినీ వ్యాన్ డ్రైవర్లు సతీష్,మస్తాన్ రెడ్డి,గిరి,రమణయ్య,చంగయ్య తదితరులు ఉన్నారు

# జగన్ వ్యాఖ్యలు హాస్యాస్పదం, అవివేకం


**- ఆకాశం మీద ఉమ్మి వేస్తే తిరిగి వేసిన వారి ముఖం మీదనే పడుతుంది : డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**



**వేంపల్లి - సూర్య వాస్తవం, ఆగస్టు 14:** రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడు హాట్ లైన్లో మాట్లాడుకుంటూ ఉంటారు, అందువల్ల ఆంధ్రాలో దొంగ ఓట్లపై రాహుల్ గాంధీ మాట్లాడడం లేదు ,అసలు కాంగ్రెస్ ఒక పార్టీయేనా అని వైకాపా అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యానించడం హాస్యాస్పదం, అవివేకం, అజ్ఞానం. గురు వారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ... రాజ్యసభ మాజీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య అధికార ప్రతిదీ డాక్టర్ నరేదు తులసిరెడ్డి జగన్మోహన్ రెడ్డి పై విరుచుకుపడ్డారు.రాష్ట్రంలో బిజెపి అంటే బి అంటే బాబు, జె అంటే జగన్, పి అంటే పవన్ .ఇది అందరికీ తెలిసిన విషయమేనని తులసి రెడ్డి ఎద్దేవా చేశారు .బిజెపి చేతిలో అటు తెలుగుదేశం పార్టీ ,ఇటు వైకాపా పార్టీ ,ఇటు జనసేన పార్టీ ,ముగ్గురు నాయకులు అటు చంద్రబాబు నాయుడు ,ఇటు జగన్మోహన్ రెడ్డి ,ఇటు పవన్ కళ్యాణ్ ఈ ముగ్గురు నాయకులు, ఈ మూడు పార్టీలు నరేంద్ర మోడీ ,అమిత్ షా చేతిలో కీలుబొమ్మలు, కబాలీలు అని తులసి రెడ్డి ధ్వజ మెత్తారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ .జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి ప్రధాన రాజకీయ ప్రత్యర్థి పార్టీ బిజెపి .అటువంటి బిజెపి నాయకత్వంలో ఉన్నటువంటి ఎన్ డి ఏ లో తెలుగుదేశం పార్టీ భాగస్వామి .దానికి నాయకుడు చంద్రబాబు నాయుడు. అటువంటి చంద్రబాబు నాయుడు తో రాహుల్ గాంధీ హాట్ లైన్ లో మాట్లా డుతారని జగన్మోహన్ రెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉంది. అబద్ధం చెప్పినా అతికినట్టు ఉండాలి .బొంకరా బొంకరా పోలిగా అంటే టంగుటూరి మిరియాలు తాటికాయంత అన్నట్లుంది జగన్మోహన్ రెడ్డి వైఖరి .కాంగ్రెస్ పార్టీ అది ఒక పార్టీనేనా అని జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యానించడం గర్హనీయమని తులసి రెడ్డి అన్నారు. 140 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం కలిగిన పార్టీ కాంగ్రెస్ పార్టీ .ఈ దేశానికి స్వాతంత్రం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ. నవభారత నిర్మాణంలో ప్రముఖ పాత్ర వహించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ .రవి అస్తమించని బ్రిటిసామ్రాజ్యా ధినేతలను భారతదేశపు పొలిమేరల నుండి తరిమికొట్టి భారతమాత దాస్య శృంఖ లాలు చేధించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ .జాతి పిత మహాత్మా గాంధీ,శాంతి దూత జవహర్లాల్ నెహ్రూ ,విప్లవ నేత నేతాజీ సుభాష్ చంద్రబోస్, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ ,ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరమ్మ ,రైతుబిడ్డ నీలం సంజీవరెడ్డి ,త్యాగశీలి సోనియమ్మ లాంటి ప్రపంచ నాయకులు నాయకత్వం వహించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ .ఇది దేశభక్తుల పార్టీ .త్యాగదనుల పార్టీ .అనేక సంవత్సరాల పాటు ఈ దేశాన్ని, రాష్ట్రాన్ని పరిపాలించిన పార్టీ .స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఈ 78 సంవత్సరాల లో ఆంధ్రప్రదేశ్ను 52 సంవత్సరాల పాటు కాంగ్రెస్ పరిపాలించింది .21 సంవత్సరాలు పాటు తెలుగుదేశం ,కేవలం ఐదు సంవ త్సరాలు మాత్రమే వైకాపా పరి పాలించింది .అటువంటి పార్టీని పట్టుకొని అదీ ఒక పార్టీనా అని జగన్మోహన్ రెడ్డి విమర్శించడం విడ్డూరం .అంతెందుకు జగన్మోహన్ రెడ్డి తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఏ పార్టీ నుండి గెలిచా రు ?కాంగ్రెస్ నుండి కాదా ?ఆరుసార్లు పులివెందుల ఎమ్మెల్యేగా, నాలుగు సార్లు కడప ఎంపీగా, మూడు సార్లు మంత్రిగా, రెండుసార్లు ముఖ్య మంత్రిగా ,‾ రెండుసార్లు పిసిసి అధ్యక్షునిగా ,ఒకసారి స్టీఫ్ లీడర్ గా ఏ పార్టీ నుండి ఇవన్నీ వచ్చాయి ?కాంగ్రెస్ కాదా ?జగన్మోహన్ రెడ్డి రాజకీయ ప్రస్థానం ఏ పార్టీతో ప్రారంభమైంది ? కాంగ్రెసుతో కాదా? 2009లో కడప లోక్సభ స్థానానికి కాంగ్రెస్ టికెట్ మీద కదా జగన్మోహన్ రెడ్డి పోటీ చేసి గెలిచింది .జగన్మోహన్ రెడ్డి రాజకీయ ప్రస్థానమే కాంగ్రెస్ పార్టీతో .అటువంటి కాంగ్రెస్ పార్టీని పట్టుకొని జగన్ అవాకులు చవాకులు పేలడం శోచనీయం. ఆకాశం మీద ఉమ్మివేస్తే అది తిరిగి తమ ముఖాన్ని పడుతుంది అన్న నగ్న సత్యాన్ని గ్రహించవలసిందిగా జగన్మోహన్ రెడ్డికి తులసి రెడ్డి సూచించారు.

# పట్నం ఎస్ఐ రాజశేఖర్‌ను సర్వీసు నుంచి తొలగింపు

**పుట్టపర్తి - సూర్య వాస్తవం, ఆగస్టు 14:** పట్నం ఎస్.ఐ రాజశేఖర్ పోలీస్ శాఖ నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.ఈ మేరకు కర్నూలు రేంజ్ డీఐజీ ఆదేశాల మేరకు శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసారు. న్యాయం కోసం వచ్చిన ఓ బాధిత మహిళను లైంగికంగా వేధించిన ఫలితంగా ఈ నిర్ణయం తీసుకున్నారు.పోలీస్ అధికారుల చొరవను జిల్లా ప్రజలు ప్రశంసిస్తున్నారు.



# భూగర్భ జలాల స్థాయి పెంపుపై ప్రత్యేక దృష్టి సారిస్తాం

**- వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రికి వివరించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**





**అన్నమయ్య బ్యూరో- సూర్య వాస్తవం, ఆగస్టు 14:** జిల్లాలో భూగర్భ జలాల పరిమాణ స్థాయి పెంపుదలకు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రాష్ట్ర ముఖ్యమంత్రికి నివే దించారు. గురువారం అమరావతి నుంచి భూగర్భ జలాల పరిణామాల స్థాయిపై జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, నీటి వినియోగదారుల సంఘాల డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు, జల వనరుల సిబ్బంది తదితరులతో రాష్ట్ర ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. రాయచోటి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, ఇరిగేషన్ ఎస్ఈ వెంకటరమణయ్య, కంచాల చెరువు కమిటీ చైర్మన్ మదన్ మోహన్ రెడ్డి, శెట్టిపల్లి పెద్ద చెరువు చైర్మన్ రవీంద్రారెడ్డి సాగునీటి వినియోగదారుల సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ జిల్లాలోని మూడు మండలాల్లో భూగర్భ జల పరిణామాలు 20 శాతం కన్నా తక్కువగా ఉన్నాయని, భూగర్భ జలాల పరిమాణ స్థాయి పెంపుదలకు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రికి నివేదించారు. రాజంపేట డివిజన్ లో అధిక వర్షపాతం నమోదు కావడం, అలాగే తిరుమలలో కురిసిన వర్షం ఈ ప్రాంతాలకు చేరుకోవడం వల్ల భూగర్భ జల పరిణామాల స్థాయి బాగుందన్నారు. మదనపల్లి డివిజన్ లో భూగర్భ జలాల స్థితి యావరేజ్ స్థాయిలో వుందని కలెక్టర్ వివరించారు. రాయచోటి డివిజన్ లో కూడ భూగర్భ జలాల స్థాయి తక్కువగా ఉందన్నారు. ఈ సంవత్సరం జిల్లాలో వర్షపాతం లోటు 60 శాతం వరకు ఉండడంతో పాటు జిల్లాలో అధికభాగం రాతి భూములు ఉండటం, భూభాగం స్లోప్‌గా ఉండడం వల్ల వర్షపు నీరు పల్లపు ప్రాంతాలకు చేరిపోతుండటం వల్ల భూగర్భ జలాల నిల్వలు తగ్గుతున్నట్లు కలెక్టర్ వివరించారు.

వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ నిర్మాణాలు చేపట్టడం, చిన్నచిన్న చెక్ డ్యామ్‌లు నిర్మించడం, వర్షపు నీటిని నిల్వచేసే ఫార్మ్ పాండ్ల నిర్మాణాలు చేపట్టి భూగర్భ జలాల పరిమాణ స్థాయి పెంపుదలకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సీఎంకు వివరించారు. ఇరిగేషన్ వనరులు పరిమితంగా వున్న కారణంగా జిల్లాలో తాగునీరు మరియు సాగు నీటి అవసరాలకు అధికంగా బోర్‌వెల్స్‌పై ఆధారపడు తున్నామన్నారు. అయితే హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ ద్వారా వెళుతున్న నీటి ప్రవాహాల వల్ల కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల స్థాయి మెరుగుపడుతున్నట్లు కలెక్టర్ సీఎంకు నివేదించారు.

అంతకు ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ భూగర్భ జలాల సంరక్షణ అందరి బాధ్యత జిల్లా కలెక్టర్లు, సాగునీటి సంఘాల వినియోగదారుల సంఘాల అధ్యక్షులు, సభ్యులు, ఇరిగేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి భూగర్భ జల పరిణామాల స్థాయి పెంపుదలకు కృషి చేయాలన్నారు. ప్రధానంగా వర్షపు నీటిని నిల్వ చేయడానికి రైన్‌వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు ప్రోత్సహించడం, చెరువుల్లో పూడికతీత పనులు, చెక్ డ్యామ్ లు, ఫారం పాండ్ల నిర్మాణాలను విస్తృతంగా చేపట్టాలన్నారు. గ్రామస్థాయిల్లో నీటి సంరక్షణ కమిటీలు ఏర్పాటు చేయడంతో పాటు అధికారులు, రైతులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సభ్యులు కలసికట్టుగా నీటి వనరులను ఆదా చేస్తే భవిష్యత్ తరాలకు నీటి భద్రతను కల్పించవచ్చని సీఎం ఆదేశించారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**పెళ్ళకూరు–సూర్యా వాస్తవం ఆగస్టు 14:** పెళ్లకూరు మండలం భీమవరం గ్రామానికి చెందిన శేఖర్ నాయుడు కుమారుడు అఖిల్ కు చిల్లకూరు గ్రామానికి చెందిన చిల్లకూరు మునిరాజా మనవరాలు మహితకు నాయుడుపేట కె.ఎం.ఆర్ కన్వెన్షన్ సెంటర్లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్న సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ఆమె భర్త పార్థసారథి. టిడిపి మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య, నాయకులు దామెర ప్రసాద్ నాయుడు, కందమూడి శివకుమార్, పాపాడి రాజగోపాల్ రెడ్డి, కృష్ణం నాయుడు, సిద్దులయ్య నాయుడు, నరేంద్ర యాదవ్ ఉదయ్ కుమార్ నాయుడు నరేంద్ర నాయుడు తదితరులు ఉన్నారు.

## ప్రజల ఆరోగ్య పరిరక్షణ దిశగా...
# పెళ్ళకూరులో పారిశుధ్య పనులు



**పెళ్లకూరు–సూర్యా వాస్తవం, ఆగస్టు 14:** ప్రజల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా పెళ్లకూరు గ్రామపంచాయతీ వైసిపి నాయకులు బైనా.శేఖర్ రెడ్డి, మోహన్ రెడ్డి లు గ్రామ పారిశుద్ధ్యని చక్క పెట్టాలని, అంటు రోగాలు ప్రబలకుండా నివారించాలని, సర్పంచ్ తడగలవాణి ఎట్టకేలకు ప్రజారోగ్యం దృష్ట్యా పారిశుధ్య పనులు చెక్కపెట్టేందుకు మూసుకుపోయిన మురికి నీటి కాలువలను గురువారం పూడికతీత కార్యక్రమాలు చేపట్టి నీటి ప్రవాహానికి అవరోధాలు లేకుండా చేపట్టారు. ఎన్నో ఏళ్లు క్రితం పెళ్లకూరు గ్రామంలో డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేశారు. వాటి పర్యవేక్షణ గాలికి వదిలేయడంతో గృహాల నుండి వెలువడే పలు రకాల వ్యర్థాలు, మట్టితో పూ డిపోయింది. అప్పటినుండి మురికి నీరు రోడ్లపై పారి నడవలేని స్థితిలో పురవీధులు మారాయి. ఈ పరిస్థితి చక్క పెట్టాలని గ్రామస్తులు పదేపదే పంచాయితీ పాలకుల తో పాటు, ఆ గ్రామ వైసిపి నాయకులకు ఫిర్యాదులు చేసారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి కి అస్తవ్యస్తమైన పారిశుద్ధ్యన్ని నివారించాలని గ్రామస్తులు గతంలో ఫిర్యాదులు చేయడం జరిగింది. దీంతో బైనా శేఖర్ రెడ్డి, మోహన్ రెడ్డిలు బలపరిచి గెలిపించుకున్న సర్పంచి సారథ్యంలోనే మురికి నీటి కాలువలకు మోక్షం కలిగించారు. ఎన్నో నెలలుగా పరిష్కారం కాని సమస్య మురికి నీటి కాలువలను కూలీల చేత శుభ్రం చేయించడంతో ఆ గ్రామంలోని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

# జగన్ గన్‌మెన్ల ఓవరాక్షన్

**- జగన్‌కు షేక్ హ్యాండ్**
**ఇచ్చేందుకు ప్రయత్నం చేసిన కార్యకర్తలపై దాడి**



**అనంతపురం క్రైం – సూర్య వాస్తవం, ఆగస్టు 14:** అనంతపురం జిల్లా ఉరవకొండలో వివాహ వేడకకు జగన్ హాజరయ్యారు. అయితే వివాహ కార్యక్రమానికి జగన్ హాజరయ్యే క్రమంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు వెళ్లారు. జగన్‌కు షేక్ హ్యాండ్ ఇచ్చేందుకు ప్రయత్నం చేశారు. అయితే ఆ సమయంలో జగన్ గన్ మెన్లు ఓవరాక్షన్‌కు పాల్పడ్డారు.జగన్ దగ్గరకు వెళ్లేందుకు ప్రయత్నించిన కార్యకర్తలపై దాడి చేశారు. ఈ దాడిలో ఓ కార్యకర్త చేతికి గాయాలయ్యాయి. ఈ సమయంలో తోపు లాట జరగడంతో మహిళ అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆమెను ఆస్పత్రికి తరలించారు. తమ అభిమాన నాయకుడికి షేక్ హ్యాండ్ ఇస్తే తప్పా అంటూ వైసీపీ కార్యకర్తలు ప్రశ్నించారు. తమ అధినేత సమక్షంలోనే గన్ మెన్లు చాలా అత్యుత్సాహం ప్రదర్శించారని మండిపడ్డారు.

# ఉరేసుకుని ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య



**మదనపల్లె– సూర్య వాస్తవం, ఆగస్టు 14:** ఉరి వేసుకొని ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుని మృతి చెందింది. ఈ విషాదకర సంఘటన గురువారం రాత్రి బి.కొత్తకోటలో వెలుగు చూసింది. మదనపల్లె జిల్లా ఆస్పత్రి అవుట్ పోస్టు పోలీసుల కథనం మేరకు.. అన్నమయ్య జిల్లా, తంబళ్లపల్లె నియోజకవర్గంలోని బి.కొత్తకోట మండలం, శెట్టిపల్లికి చెందిన ఎం.నాగరాజు కుమార్తె స్రవంతి (16) ఇంటర్ చదువుతోంది. తల్లి దండ్రులు పొలంపనులకు వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చారు. బిడ్డ కాలేజీ నుంచి వచ్చేసిందని అడగడంతో మనస్థాపం చెందింది. విద్యార్థిని ఇంట్లో ఉరేసుకోవడం చూసి, వెంటనే మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించగా మృతి చెందిందని డాక్టర్లు తెలిపారు.

# అధికారికంగా సర్దార్ గౌతు లచ్చన్న జయంతి

**- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**
**- 16న రాష్ట్ర వ్యాప్తంగా సర్దార్ జయంతి**
**- సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు**



**శ్రీసత్యసాయి బ్యూరో – సూర్య వాస్తవం, ఆగస్టు 14:** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించినట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను మంత్రి వెల్లడించారు. ఈ నెల 16వ తేదీన ఆయన జయంతిని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తు న్నామన్నారు. రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహిం చనున్నట్లు తెలిపారు. అణగారిన వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు గౌతు లచ్చన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించినందుకు సీఎం చంద్రబాబుకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. 1909 ఆగస్టు 16న ప్రస్తుత శ్రీకాకుళం జిల్లా సోంపేట తాలూకాలో బారువా గ్రామంలో ఒక సాధారణ గౌడ కుటుంబంలో గౌతు చిట్టయ్య, రాజమ్మ దంపతులకు 8వ సంతానంగా లచ్చన్న జన్మించారన్నారు. గౌతు లచ్చన్న పోరాట యోధుడే కాదు గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. అంటరానితనంపై అలుపెరగని పోరాటం చేశారని, హరిజన రక్షణ యాత్రలు నిర్వహించారని తెలిపారు. హరి జనులకు దేవాలయాల ప్రవేశాలు చేయించారన్నారు. బడుగు, బలహీన వర్గాల్లో విద్యావ్యాప్తికి రాత్రి బడులు నిర్వహించారన్నారు. జమిందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున్న పోరాటం చేసిన యోధుడు గౌతు లచ్చన్న అని వెల్లడించారు. మహాత్మా గాంధీ పిలుపు మేరకు తన 21వ ఏటా గౌతు లచ్చన్న స్వాతంత్ర్యోద్యమంలోకి దూకారన్నారు. ఎన్నో పర్యాయాలు జైలుకెళ్లారన్నారు. 1952లో సోంపేట నియోజకవర్గం నుంచి గెలుపొంది గౌతు లచ్చన్న మద్రాసు రాష్ట్ర శాసనసభలో తొలిసారిగా అడుగు పెట్టారన్నారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటులో గౌతు లచ్చన్న కీలక పాత్ర పోషించారన్నారు. టంగుటూరు ప్రకాశం పంతులు, బెజవాడ గోపాలరెడ్డి మంత్రివర్గంలో లచ్చన్న మంత్రిగా పనిచేసిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. పబ్లిక్ అక్కౌంట్స్ ఛైర్మన్ గా కూడా పనిచేసిన గౌతు లచ్చన్న తరవాత అన్ని రాజకీయ పార్టీలతో తెగతెంపులు చేసుకుని, బడుగు వర్గాల సంక్షేమానికి కృషి చేస్తూ వచ్చారన్నారు. గౌతు లచ్చన్న 2006 ఏప్రిల్ 19న కన్ను మూశారనన్నారు. కార్యదక్షత, ఉక్కు సంకల్పం వల్లే గౌతు లచ్చన్నకు సర్దార్ అని బిరుదు వచ్చిందన్నారు. దేశంలో సర్దార్ గా సర్దార్ వల్లభాయి పటేల్ కు, గౌతు లచ్చన్న మాత్రమే పేరుగాంచారన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని సేవలు చేసిన సర్దార్ గౌతు లచ్చన్న జయంతిని అధికారికంగా నిర్వహించడం ఎంతో ఆనందం కలిగిస్తోందన్నారు.ఈ మేరకు సీఎం చంద్రబాబుకు మంత్రి సవిత ధన్యవాదాలు తెలిపారు. ఈ నెల 16న ఆయన జయంతిని రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహి స్తున్నామన్నారు. రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించను న్నట్లు మంత్రి సవిత వెల్లడించారు.



## శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాలలో
# ఇంజనీరింగ్ విద్య - అవకాశాలపై అవగాహన



**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం, ఆగస్టు 14:** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం నాడు ఇంజనీరింగ్ ఉద్యోగ మార్కెట్లో అవకాశాలు– సవాళ్లు, విజయానికి మార్గాలు అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ కే. కళ్యాణి రాధ, ప్రొఫెసర్, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్, జేఎన్టీయూ, అనంతపూర్ రిసోర్స్ పర్సన్ గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఇంజనీరింగ్ రంగం వేగంగా మారిపోతున్న పరిసరాల్లో, విద్యార్థులు మరియు యువ ఇంజనీర్లు సరైన దిశలో ప్రయాణించడం అత్యంత అవసరం అని, సాంకేతికతలో జరుగుతున్న వేగవంతమైన మార్పులు, పరిశ్రమలలో ఆటోమేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ వంటి కొత్త ధోరణులు ఇంజనీరింగ్ ఉద్యోగ మార్కెట్‌ను మలుపు తిప్పుతున్నాయని అభిప్రాయపడ్డారు.
ఉద్యోగ మార్కెట్‌లో గత దశాబ్దంలో ఐటి, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, సివిల్ వంటి సాంప్రదాయ విభాగాలతో పాటు డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్, రోబోటిక్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి కొత్త విభాగాల్లో ఉద్యోగ అవకాశాలు విస్తరిస్తున్నాయని,అయితే పోటీ కూడా పెరుగుతున్న సందర్భంగా కంపెనీలు కేవలం డిగ్రీ లేదా సర్టిఫికేట్ కాకుండా, సమస్య పరిష్కార నైపుణ్యం, ఆవిష్కరణ దృష్టి, జట్టు సహకారం, మరియు నిరంతర విద్యా దృక్పథాన్ని ఎక్కువగా విలువనిస్తున్నాయని వివరించారు. ఉద్యోగ



అన్వేషణలో విజయం సాధించడానికి ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్‌లు, క్యాడ్ టూల్స్, సిమ్యులేషన్ సాఫ్ట్‌వేర్‌లు, డేటా అనలిటిక్స్‌లో ప్రావీణ్యం సంపాదించాలని సర్టిఫికేషన్ కోర్సు చేయడం ద్వారా మార్కెట్లో ప్రత్యేకతను చాటుకుని విద్యార్థి దశలోనే పరిశ్రమలో ఇంటర్న్‌షిప్ చేయడం ద్వారా వాస్తవ ప్రాజెక్టులు, వర్క్ కల్చర్, మరియు ప్రొఫెషనల్ నెట్వర్కింగ్‌కి పరిచయం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. సాఫ్ట్ స్కిల్స్ కమ్యూనికేషన్, లీడర్‌షిప్, టైమ్ మేనేజ్‌మెంట్, మరియు ప్రెజెంటేషన్ స్కిల్స్‌ను అభివృద్ధి చేయడం ద్వారా ఇంటర్వ్యూలో ప్రత్యేక గుర్తింపు సాధించవచ్చు అని అభిప్రాయపడ్డారు. నెట్వర్కింగ్, ప్రొఫెషనల్ ప్లాట్‌ఫారమ్స్, లింక్డ్ ఇన్, జీఐటీహబ్, రీసెర్చ్ గేట్ వంటి ప్లాట్‌ఫారమ్‌లలో ప్రొఫైల్‌ను అప్డేట్ చేయడం, ప్రాజెక్టులు షేర్ చేయడం, పరిశ్రమ నిపుణులతో కనెక్ట్ అవ్వడం వల్ల అవకాశాలు పెరుగుతాయని వివరించారు నిరంతర అభ్యాసం ద్వారా కొత్త సాంకేతికతలు, టూల్స్, మరియు పరిశ్రమ ధోరణులపై నిరంతరం అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ కోర్సులు ద్వారా కొత్త నైపుణ్యాలు అలవర్చుకోవాలని ఉద్యోగ మార్కెట్‌లో కఠినమైన పోటీ, గ్లోబల్ ఆర్థిక మార్పులు, మరియు సాంకేతిక పరిణామాల వేగం వంటి అంశాలు సవాళ్లు అయినప్పటికీ, సరైన వ్యూహం, క్రమశిక్షణ, మరియు అనువర్తన శక్తి ఉంటే యువ ఇంజనీర్లు విజయాన్ని వివరించారు. ఇంజనీరింగ్ విద్యార్థులు కేవలం డిగ్రీతో ఆగిపోకుండా, నిరంతర అభ్యాసం, ప్రాక్టికల్ అనుభవం, వ్యక్తిత్వ వికాసం ద్వారా తమ కెరీర్‌కి బలమైన పునాది వేయాలి. ప్రస్తుత పరిస్థితుల్లో, “సాంకేతికతతో పాటు మన నైపుణ్యాలు కూడా అప్‌డేట్ అవుతూ ఉండాలి” అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి.వెంకటరమణ,వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పులివెందులలో ప్రజా విజయం...!

**- జడ్పీటీసీ గెలుపు పై..**
**- టీడీపీ జిల్లా**
**అధికార ప్రతినిధి వల్లెపు సోమశేఖర్**



**శ్రీ సత్యసాయి బ్యూరో – సూర్య వాస్తవం, ఆగస్టు 14:** ఉమ్మడి కడప జిల్లాలోని పులివెందుల, ఒంటి మిట్టలో జరిగిన జడ్పీటీసీ ఉపఎన్నికల్లో టీడీపీ ప్రజా విజయం సాధించిందని శ్రీ సత్య సాయి జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి వల్లెపు సోమశేఖర్ గురువారం హర్షం వ్యక్తం చేశారు. జడ్పీటీసీ ఉప ఎన్నికల ఫలితాలపై హర్షం వ్యక్తం చేస్తూ తన అభిప్రాయాన్ని ఆనందం వ్యక్తం చేశారు గత ముప్పై ఏళ్లుగా పులివెందులలో ప్రజలు స్వేచ్ఛగా పోలింగ్ కేంద్రం వద్దకు వచ్చి ఓటు హక్కును వినియోగిం చుకోలేదని..

ఈ నెల పన్నెండవ తేదీన జరిగిన జరిగిన జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో ప్రజా స్వామ్య పద్ధతిలో ఉపఎన్నిక జరగటంతో టిడిపి అభ్యర్థులు లతారెడ్డి, ముద్దుకృష్ణ మారెడ్డిలు గెలుపు సాధించారని అన్నారు.. ఈ ఎన్నికల ఫలితాలు పై వైసీపీ అధ్యకులు జగన్ రెడ్డికి, వైసీపీ నాయకులకు కార్యకర్తలు నిద్ర పట్టలేదని అన్నారు.. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ లు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలుసుకొని ప్రజలు తెలుగు దేశం పార్టీకి ఓట్లు వేసి గెలిపించారని అన్నారు.

ఎన్నికల సమయంలో చెప్పిన సూపర్ సిక్స్ పథకాలు ఇప్పటికే కూటమి ప్రభుత్వం పూర్తి చేసిందని.. నేడు మహిళలకు ఉచిత బసు ప్రయాణం కూడా అమలు చేస్తూ మరొక హామీని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభిస్తున్నారని తెలిపారు. నూతనంగా ఎన్నికైన పులివెందుల ఒంటిమిట్ట జడ్పిటిసిలకు శు భాకాంక్షలు తెలిపారు. వీరి గెలుపు కోసం కృషిచేసిన ప్రతి ఒక్క నాయకుడికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )